

### తెలంగాణ ఎన్నికల్లో అనూహ్య

# పరిణామాలు

**ఎమ్మెల్యేల గెలుపుపై హైకోర్టులో పిటిషన్లు**

**కెటిఆర్, హరీష్‌రావుల ఎన్నికపైనా వ్యాజ్యాలు**

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ రాజకీయాలు వేడెక్కు తున్నాయి. తెలంగాణలో ఓటమి చెందిన బిఆర్ఎస్ నేతలు కన్నూమిన్నూ గానక మాట్లాడుతున్నారు. మరీ ముఖ్యంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ తీరు దారుణంగా ఉంది. బజారు రాజకీయ నాయకుడి కన్నా దారుణంగా అయన ప్రవర్తన ఉంది. అయన తన వైఖరి మార్చుకోకుంటే ప్రజలు మరోమారు ఎంపి ఎన్నికల్లోనూ గుణపాఠం చెప్పక తప్పదు. ఇకపోతే గత నవంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలిచిన 24 మంది అభ్యర్థుల ఎన్నికను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వారి ఎన్నిక చెల్లదని, శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేసి.. తమను ఎమ్మెల్యేలుగా ప్రకటించాలని మరికొందరు ఉన్నత న్యాయస్థానాన్ని అశ్రయించారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఎన్నికను సైతం సవాల్ చేశారు. అయితే, నిబంధనల ప్రకారం ఎన్నికలు ముగిసిన 45 రోజుల్లోపే ఆ ఎన్నికను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ పిటిషన్లన్నీ ఇంకా స్క్రూట్నీ దశలోనే ఉన్నాయి. అన్నీ సక్రమంగా ఉంటే త్వరలోనే హైకోర్టు రిజిస్ట్రీ వీటికి నెంబర్లు కేటాయించనుంది.

2వ పేజీలో...



- ఇతరులతో పోల్చి విద్యార్థుల్లో న్యూనత పెంచవద్దు
- పరీక్ష పే చర్చ కార్యక్రమంలో ప్రధాని మోదీ సూచన

### ఒత్తిడితో కూడిన చదువు

# మంచిదికాదు

2వ పేజీలో...

న్యూఢిల్లీ, : విద్యార్థులపై ఒత్తిడి పెంచడం.. ఇతరులతో పోల్చడం వంటి చర్యలు సరికాదని తల్లిదండ్రులకు ప్రధాని మోడీ సూచించారు. పాజిటివ్ దృక్పథంతో వారిని ముందుకు సాగేలా చూడాలన్నారు. రోజుకు 10 నుంచి 12 గంటలు చదవాలని తల్లిదండ్రులు విద్యార్థుల పైన ఒత్తిడి చేయడం మంచిది కాదని ప్రధాని మోదీ అన్నారు. పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఢిల్లీలోని భారత మండపంలో విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా పరీక్షలు రాసే చిన్నారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.



### సుప్రీంకోర్టులో

2వ పేజీలో...

## చంద్రబాబుకు

# ఊరట

**బెయిల్ రద్దు పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం**

న్యూఢిల్లీ, : సుప్రీంకోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి ఊరట లభించింది. ఐఆర్ఆర్ కేసులో సోమవారం ధర్మాసనం విచారణ జరిపింది. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. కనీసం నోటీసులు కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. గతంలో సుప్రీంకోర్టు ఇదే కేసులో దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని రద్దు చేసిన నేపథ్యంలో చంద్రబాబు బెయిల్ రద్దు పిటీషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని సుప్రీం దర్మాసనం స్పష్టం చేసింది. ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది.




### రాజ్యసభ ఎన్నికలకు

# షెడ్యూల్ విడుదల

- తెలుగు రాష్ట్రాల్లో ఆరు స్థానాలకు ఎంపిక
- ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్
- ఫిబ్రవరి 27న పోలింగ్ ..అదే రోజున ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ, :రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది సభ్యుల ఎంపికకు ఈసీ షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుండగా.. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. అదే రోజున ఓట్ల లెక్కింపు ఉంటుంది. నామినేషన్ దాఖలుకు ఫిబ్రవరి 15 చివరి తేదీ, ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 20. తెలంగాణలో మూడు, ఏపీలో మూడు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. రాజ్యసభ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం నాడు షెడ్యూల్ విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి అరు స్థానాలకు ఎన్నిక జరగనుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు, తెలంగాణ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ నెలలో ముగియనుంది.




### అభివృద్ధి కోసం పదేళ్లపాటు

2వ పేజీలో...

# కష్టపడ్డాం

*మహాలక్ష్మీతో ఆటోడ్రైవర్లకు గోస*
*ఎక్కడా 24 గంటల కరెంట్ రావడం లేదు*
*చేవెళ్ల అసెంబ్లీ సమీక్షలో కెటిఆర్ విమర్శలు*

2వ పేజీలో...



## ఇండియా కూటమిలో అప్పడే బీటలు

**బిజెపి శక్తివందన్ వర్క్‌షాపులో కిషన్ రెడ్డి**

- వైకాపా కోసం పనిచేస్తే తనపైనే దాడులా
- రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాడుతా
- బిజెపికి అండగా ఉన్నా ప్రాజెక్టులు ఎందుకు రాలేదు
- వైఎస్ మార్క్ అభివృద్ధికి దూరంగా జగన్ పాలన
- సాక్షిలో నాకూ సమాన వాటా ఉంది
- కడప కార్యకర్తల సమావేశంలో షర్మిల ఘాటు విమర్శలు

కడప, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పూర్తిగా మారిపోయా రని ఏపీసీసీ అధ్యక్షురాలు, ఆయ న సోదరి వైఎస్ షర్మిల ఆరోపిం చారు. వైకాపా కోసం నిస్వార్థం గా పని చేస్తే.. ఇప్పుడు తనపైనే వ్యక్తిగత దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



### ముఖ్యమంత్రి అయ్యాక

8వ పేజీలో...

# మారిన జగన్



## విద్యామంత్రిగా కోదండరామ్..?

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: తెలంగాణ నూతన విద్యా శాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాం నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయనకు రేవంత్ సర్కార్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. ఈ క్రమంలో త్వరలోనే ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఈ పదవి అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనిపై కొద్ది రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి మంత్రి పదవులు కేటాయించాలనే దానిపైనా సీఎం సూచనల మేరకు కాంగ్రెస్ పెద్దలు దృష్టి సారించినట్లు సమాచారం.

2వ పేజీలో...



### కెటిఆర్‌వి అహంకారపూరిత

# వ్యాఖ్యలు

- సిఎం రేవంత్‌పై వ్యాఖ్యలు దారుణం
- మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి, మల్లు రవి
- అహంకారానికి పరాకాష్ట అన్న సిపిఐ నారాయణ

2వ పేజీలో...

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: సీఎంరేవంత్ రెడ్డి.. కేసీఆర్ కాలు గోటికి కూడా సరిపోడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు పెరిగాయి. కెటిఆర్ అహంకారానికి పరాకాష్టగా పలువురు నేతలు మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు, మంత్రులు, సిపిఐ నేత నారాయణ కూడా మండిపడ్డారు. ఇంకా అధికార అహంకారం వీడలేదని విమర్శలు చేశారు. కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కెటిఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదన్నారు. ప్రజలు గుణపాఠం చెప్పినా పద్దతి మారలేదన్నారు. కాలి గోటికి సరిపోనివాడే మిమ్మల్ని ఫామ్ హౌస్ కు పంపించాడని ఘాటు విమర్శలు చేశారు.

అయ్యావని విమర్శించారు. రేవంత్ రెడ్డి చిటికెనా వేలుకు కూడా సరిపోవంటూ కేటీఆర్ పై ధ్వజమెత్తారు. కేటీఆర్ అహంకారంతోనే నల్లగొండ జిల్లాలో వేల ఓట్లు మెజార్టీతో ఎమ్మెల్యేలు గా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది అంటే చేసే చూపిస్తుందని తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి అన్నారు. సోమవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోరని అంటూ కేటీఆర్ మాట్లాడిన మాటలు ఆయన అహంకారానికి పరాకాష్ట అని అన్నారు. ప్రజలు తీర్పు ఇస్తే ప్రజాస్వామ్య బద్దంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి రాష్ట్రంలో విప్లవాత్మక పాలన చేస్తున్నారని అన్నారు. ప్రజా రంజకంగా, రెడ్డిని ఇలా అనడం పద్దతి కాదని, కేటీఆర్, హరీష్ రావు వారి పద్దతి మార్చుకోవాలని మల్లు రవి హితవుపలికారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సీపీఐ అగ్ర నేత నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ తానే ముఖ్యమంత్రి అనే భావనలో ఉన్నారని మండిపడ్డారు. ఆయన మాట తీరు అలా ఉందని సీపీఐ నారాయణ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నడుస్తోందని, రేవంత్ రెడ్డి సీఎం పదవీ చేపట్టారని కేటీఆర్‌కు గుర్తుచేశారు. అయితే సిఎం అన్న గౌరవం కూడా లేకుండా కెటిఆర్ విమర్శలు చేయడం దారుణమన్నారు.

ఇది అహంకారానికి పరాకాష్ట అన్నారు. కులగణన చేపట్టాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని సీపీఐ నారాయణ స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీలో సమస్యలు ఉన్నప్పటికీ సరిదిద్దుకొని ముందుకెళ్లాలని సూచించారు. తెలంగాణ నేతలు కలుపుకొని పార్టీ ఎన్నికల ప్రచార బ్రాండ్ అంబాసిడర్‌గా అయోధ్య రామాలయం పనిచేస్తుందన్నారు. అందుకోసమే ఇంటింటికీ రాముడి అక్షింతలు పంపి లబ్ది పొందాలని ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నించాయని నారాయణ ధ్వజమెత్తారు. తీర్పులు చెప్పే న్యాయ మూర్తులు కూడా అయోధ్యకు వెళ్లొచ్చారని గుర్తుచేశారు. కోర్టులు, దర్యాప్తు సంస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయని మండిపడ్డారు. అయోధ్య రావాలని బీజేపీ అగ్రనేత అద్వానీని ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. రాముడి పేరు చెప్పి ఓట్లు అడగడాన్ని బీజేపీ ప్రారంభించిందని తేల్చిచెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో పబ్లిక్ సెక్టార్ అమ్మడం తప్ప కొత్తగా స్థాపించినవి ఏమీ లేవని విమర్శించారు. భారతదేశం హిందూ దేశం కాదని, ఇక్కడ అన్ని మతాల వారు ఉన్నారని సీపీఐ నారాయణ వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అన్ని మతాలు, వర్గాలు ఏకమై పోరాడాయని గుర్తుచేశారు.

మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో అనేక కుంభకోణాలు జరిగాయని.. ఆ కుంభకోణాల వల్లే అధికారానికి దూరం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై విసిగి పోయిన ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని తెలిపారు. సమర్థవంతంగా కరోనాను మోదీ అధ్వర్యంలో ఎదుర్కొన్నామని చెప్పారు. స్వయంగా ప్రధాని వచ్చి వ్యాక్సిన్ తయారు చేసే కంపెనీలను సందర్శించి వారికి ధైర్యం ఇచ్చారన్నారు. మోదీని విమర్శించే ధైర్యం విపక్షాలకు లేదన్నారు. ఏదో ఓ రకంగా మోదీపై కొన్ని పార్టీల్లోని నేతలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి అవినీతి లేకుండా మోదీ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాలలో కనీసం రోడ్లు కూడా ఉండేవి కావని.. ఇప్పుడు పెద్ద ఎత్తున జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు.

# అభివృద్ధి కోసం పదేళ్లపాటు కష్టపడ్డాం

**మొదటిపేజీ తరువాయి...**



హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: పదేండ్లు ఎంతో కమిట్‌మెంట్‌తో పనిచేశామని.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సర్కారును నడిపించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడోవంతు సీట్లను ఇచ్చి బలమైన ప్రతిపక్షంగా పనిచేయమని ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదేశించారని చెప్పారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్పు అనే పేరుతో అమాయకులైన యువతను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లను సర్కారు గోసపెడుతు న్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఎక్కడా 24 గంటల కరెంటు రావడం లేదని చెప్పారు. ల్గ÷తుబంధు అడిగితే చెప్పుతీసి కొడతామని అంటున్నారని విమర్శించారు. రైతుభరోసా ఇచ్చామంటూ అంతర్జాతీయ వేదికలపై అబద్ధం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులను చెప్పుతో కొడతా మంటున్న కాంగ్రెస్‌ను ఓటుతో కొడదామన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణం మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, ఇప్పటికీ అది అమలుకాలేదని చెప్పారు. రుణం తెచ్చుకున్న రైతులకు మొండి చేయి చూపించారని విమర్శించారు. డిసెంబర్ 9న రుణమాఫీ ౧÷లుపై సంతకం చేస్తామని రేవంత్ చెప్పారని గుర్తుచేశారు. తాము ప్రభుత్వంలో ఉన్నామనే విషయాన్ని కాంగ్రెస్ మర్చిపోయినట్లుందని ఎద్దేవాచేశారు. కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ప్రసంగం సామాన్య కాంగ్రెస్ కార్యకర్త ప్రసంగం కంటే హీనంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చిందని, ఆ హామీలను అమలు చేయకుంటే బట్టలిప్పి నిలబెడతా మన్నారు. నోటికొచ్చిన హామీలిచ్చి ఇరుక్కుపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ఐదేండ్లు అధికారం నిలుపుకుంటుందా.. లేదా వేచి చూద్దామన్నారు. పార్లమెంటు ఎన్నిల కోడ్ రాకముందే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బెదిరింపులకు బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడొద్దని సూచించారు. ఎలాంటి కష్టం వచ్చినా తాము అండగా నిలబడతామని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలో ప్రజల్లోకి వస్తారని చెప్పారు. దేశానికి, రాష్ట్రానికి బీజేపీ చేసిందేమీ లేదన్నారు. బీజేపీ వచ్చాకే మనం బొట్టు పెట్టుకోవడం నేర్చుకున్నాం అన్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఐటీఐఆర్‌పై బండి సంజయ్ ఒక్క మాట మాట్లాడలేదని, తెలంగాణ కోసం పార్లమెంటులో మాట్లాడేది బీఆర్ఎస్ నాయకులు మాత్రమేనని స్పష్టం చేశారు.

# విద్యామంత్రిగా కోదండరామ్..?

**మొదటిపేజీ తరువాయి...**

కాగా, ప్రభుత్వ సిఫార్సుల మేరకు ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం అమరుల్లా ఖాన్ల నియామకానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. ఈ ఎమ్మెల్సీల కోసం అంతకు ముందు పలువురి పేర్లు పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీ, అలీ మస్కతి, జాఫర్ జావీద్, పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారు పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ రేసు నుంచి వైదొలిగారు. త్వరలోనే 54 కార్పొరేషన్లకు ఛైర్మన్లు నియమించనుంది తెలంగాణ ప్రభుత్వం. పార్లమెంట్ ఎన్నికల నాటికి నామినేటెడ్ పదవుల భర్తీతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.తెలంగాణ ఉద్యమంలో అనేక వర్గాలను, సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రొఫెసర్ కోదండరాం ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణ వచ్చాక తెలంగాణ జన సమితిని స్థాపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. దీంతో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ గా నియమిస్తారని వార్తలు వచ్చినప్పటికీ...మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ఛైర్మన్ గా ఎంపిక చేసింది. కోదండరాంను మంత్రిని చేసి విద్యా శాఖను అప్పగిస్తే ప్రొఫెసర్ గా ఆయన అనుభవం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం

మెదక్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: జవహర్ లాల్ నెహ్రూ ఇంజనీరింగ్, టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా కేజీబీవీ చిప్పలు తూర్తి నర్సాపూర్ విద్యార్థినులు నుక్కడ్ నాటక్ పోటీలలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి అందుకున్న విద్యార్థులను సోమవారం తన ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమాలలో భాగంగా సార్వత్రిక ఎన్నికల్లో స్వీప్ అధ్వర్యంలో ఓటరు నమోదు కు వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు నర్సాపూర్ మండలం , చిప్పలు తూర్తి కేజీబీవీ విద్యార్థినులు నుక్కడ్ నాటక్ పోటీలలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి రావడం ఆనందం గా ఉన్నదన్నారు వివిధ కళాశాలల క్యాంపస్ అంబాసిడర్లను అభినందించారు . అనంతరం తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా సంక్షేమ అధికారిని బ్రహ్మాజీ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డిలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన ప్రశంసా పత్రాలను అందజేశారు.



# ఒత్తిడితో కూడిన చదువు మంచిదికాదు

**మొదటిపేజీ తరువాయి...**

పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడి లేకుండా చూసుకోవాలని.. తల్లిదండ్రులు కూడా వారిపై ఒత్తిడి పెంచకూడదన్నారు. పిల్లలను తల్లిదండ్రులు మరొకరితో పోల్చకూడ దని అది వారి భవిష్యత్తుకు హాని కలిగిస్తుందని మోదీ తెలిపారు. విద్యార్థులు తమతో తాము పోటీపడాలని చెప్పారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల రిపోర్ట్ కార్డును విజిటింగ్ కార్డుగా భావిస్తున్నారని, అది మంచిది కాదన్నారు. ఉపాధ్యాయులు కూడా తమ పనిని కేవలం ఉద్యోగంగా భావించకుండా.. విద్యార్థుల జీవితాలను బలోపేతం చేసే విధంగా మార్చుకోవాలన్నారు ప్రధాని మోదీ.ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు చూడాలని సూచించా రు. విద్యార్థులు మన దేశ భవిష్యత్తును నిర్మిస్తారన్న మోదీ... ఇప్పటి పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉందన్నారు. అందువల్ల ఈ కార్యక్రమం తనకి కూడా పరీక్ష లాంటిదేనని చెప్పుకొచ్చారు. ఈసారి పరీక్షా పే చర్చా కార్యక్రమానికి ప్రతి రాష్ట్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులను, ఓ టీచర్‌ను ఆహ్వానించారు. కలా ఉత్సవ్ విజేతలను కూడా ఆహ్వానించారు. ఉనీల పోర్టల్ ద్వారా సుమారు 2.26 కోట్ల మంది విద్యార్థులు ఈ కార్యక్రమం కోసం రిజిస్టర్ చేసుకున్నారు.

# తెలంగాణ ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు

**మొదటిపేజీ తరువాయి...**

2023 శాసనసభ ఎన్నికల్లో మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ తరఫున సిరిసిల్ల నుంచి పోటీ చేయగా.. కాంగ్రెస్ తరఫున మహేందర్ రెడ్డి పోటీ చేశారు. కేటీఆర్ కు 89,224 ఓట్లు రాగా, మహేందర్ రెడ్డికి 59,557 ఓట్లు వచ్చాయి. అయితే, కేటీఆర్ తన ఎన్నికల అఫిడవిట్ లో పూర్తి సమాచారం ఇవ్వలేదని.. ఆయన ఎన్నిక చెల్లదని మహేందర్ రెడ్డి పిటిషన్ లో పేర్కొన్నారు. తన కుమారుడు హిమాన్షు పేరుతో ఉన్న 32 ఎకరాల భూమి వివరాలు వెల్లడించలేదని ఫిర్యాదు చేశారు. ఈ భూమి సేల్ డీడ్ ను సైతం మహేందర్ రెడ్డి సమర్పించారు. అలాగే, అమెరికా వర్సిటీలో చదువుతున్న కుమారుడికి కేటీఆరే ఫీజు కడుతున్నా డిపెండెంట్ గా చూపలేదని అన్నారు. అలాగే, వీవీ ప్యాట్లను మరోసారి లెక్కించేలా ఎన్నికల కమిషన్ కు ఆదేశాలివ్వాలని కోరారు. కేటీఆర్ ఎన్నికను రద్దు చేసి తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ తన కొడుకు ఆస్తులు చూపలేదని మరో పిటిషన్ సైతం దాఖలైంది. అటు, సిద్ధిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కాంగ్రెస్ తరఫున హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. హరీశ్ రావుకు 1,05,514 ఓట్లు రాగా హరికృష్ణకు 23,206 ఓట్లు, చక్రధర్ కు 16,610 ఓట్లు వచ్చాయి. అయితే, హరీశ్ రావు అఫిడవిట్ లో పూర్తి సమాచారం వెల్లడించకుండా దాచిపెట్టారని, తన కుమారుడి వివరాలు పేర్కొనలేదని చక్రధర్ హైకోర్టును ఆశ్రయించారు. 2018లో 36 కేసులుండగా, 2023లో 3 కేసులు ఉన్నట్లుగా అఫిడవిట్ లో పేర్కొన్నారని.. మిగిలిన కేసుల గురించి ప్రస్తావించలేదని అన్నారు. హరీశ్ రావు ఎన్నికను రద్దు చేయాలని కోరారు. హుజూరాబాద్ నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి విజయాన్ని సవాల్ చేస్తూ బీజేపీ నేత ఈటల రాజేందర్ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే, జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ విజయాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత అజారుద్దీన్, కూకట్‌పల్లి నుంచి మాధవరం కృష్ణారావు ఎన్నికపై కాంగ్రెస్ నేత బండి రమేశ్ పిటిషన్లు దాఖలు చేశారు. అలాగే, ఆసిఫాబాద్, గద్వాల, పటాన్ చెరు, కామారెడ్డి, షాద్ నగర్, ఆదిలాబాద్, మల్కాజిగిరి, కొత్తగూడెం తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతల గెలుపును సవాల్ చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఎమ్మెల్యేల ఎన్నికల అఫిడవిట్ లో అవకతవకలు ఉన్నాయని, సరైన వివరాలు వెల్లడించలేదని ఆరోపించారు. ఈవీఎం, వీవీ ప్యాట్ లను మళ్లీ లెక్కించాలని కోరారు. మరోవైపు, నాగర్ కర్నూల్ నుంచి బీఆర్ఎస్ తరఫున బరిలో నిలిచిన మర్రి జనార్దన్ రెడ్డి ఎన్నికల కమిషన్ తన విధులు సక్రమంగా నిర్వహించలేదని పిటిషన్ వేశారు. అయితే, 2018 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పిటిషన్లే ఇప్పటికీ హైకోర్టులో పెండింగ్ లో ఉన్నాయి. అప్పటి ఎన్నికలకు సంబంధించి కొత్తగూడెం, గద్వాల ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటిస్తూ ఉన్నత న్యాయస్థానం తీర్పులు ఇచ్చింది. అయితే, ఈ ఆదేశాలపై సదరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**-టీఎస్ యుటిఎఫ్ డిమాండ్**

**-టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ**

జైనూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: మండలంలోని వివిధ గురుకుల,కేజీబీవీ,ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గణేష్ రాథోడ్,మహేందర్ రాథోడ్ డిమాండ్ చేశారు. సోమవారం వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, పాఠశాలల్లో రెగ్యులర్ వార్డెన్, కేర్ టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల విషయంలో ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని తెలియజేశారు. 317 జీవో బాధితులకు వెంటనే న్యాయం చేయాలని,పెండింగ్ లో ఉన్న 3 డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి నూతన ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలు అభినందనీయమని తెలియజేశారు. అనంతరం సంఘం సభ్యులతో కలిసి టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నిరంజన్,చరణ్,బారిక్ రావ్,సుజాత,పీరాజీ,రాజ మురళి,జంగు,తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట

**మొదటిపేజీ తరువాయి...**

ఇదే కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయని తెలిపింది. 420 సెక్షన్ చంద్రబాబుకు ఎలా వర్తిస్తుందని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. 17 ఏ సెక్షన్‌తో ఈ కేసుకు కూడా సంబంధం ఉందా? అని ధర్మాసనం నిలదీసింది. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కాగా ఐఆర్ఆర్ కేసులో ఏపీ హైకోర్టు చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఏపీ ప్రభుత్వం హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేసింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి ఊరట లభించింది. ఐఆర్ఆర్ కేసులో సోమవారం ధర్మాసనం విచారణ జరిపింది. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. కనీసం నోటీసులు కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. గతంలో సుప్రీంకోర్టు ఇదే కేసులో దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని రద్దు చేసిన నేపథ్యంలో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

# రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**మొదటిపేజీ తరువాయి...**

రాజ్యసభ సభ్యుల నియామకం కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 8వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. రాజ్యసభ సభ్యుల ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరుగుతుంది. ఏప్రిల్ నెలఖారుకు 56 మంది రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ముగియనుంది.

తెలుగురాష్ట్రాల్లో మొత్తం 6 స్థానాలు ఖాళీ అవుతుండగా .... తెలంగాణాలో 3 స్థానాలకు.. అంధ్రప్రదేశ్? లో 3 స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగనున్నాయి. అత్యధికంగా... ఉత్తరప్రదేశ్ లో 10 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ నుంచి రిటైర్ అవుతున్న రాజ్యసభ ఎంపీల్లో వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్ కుమార్ ఉన్నారు. అంధ్రప్రదేశ్ నుంచి రిటైర్ అవుతున్న ఎంపీల్లో సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర కుమార్,. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు ఉన్నారు. యూపీలో అత్యధికంగా 10 మంది సభ్యులను ఎన్నుకోనున్నారు. ఆ తరవాత బీహార్, మహారాష్ట్రలో ఆరుగురు చొప్పున సభ్యుల ఎన్నిక జరగనుంది. ఇక పశ్చిమబెంగాల్‌లో ఐదుగురు, మధ్యప్రదేశ్‌లో ఐదుగురు, కర్ణాటకలో నలుగురు సభ్యులను ఈ ఎన్నికల ద్వారా ఎన్నుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, రాజస్థాన్‌లో మూడు సీట్లున్నాయి. ఛత్తీస్‌గఢ్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఒక్కో సీట్‌కి ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 16వ తేదీన నామినేషన్లు పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 20 చివరి తేదీగా ఎన్నికల సంఘం వెల్లడించింది. ఫిబ్రవరి 27న సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ ప్రక్రియ మొదలవుతుంది. రాజ్యసభ సభ్యుల్ని ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. బ్యాలెట్ పేపర్ విధానంలో ఈ ఎన్నిక జరుగుతుంది. బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల వివరాలుంటాయి. ఆ పేర్లలో తనకు నచ్చిన పేరుని మార్క్ చేసి బాక్స్‌లో వేస్తారు ఎమ్మెల్యేలు. తొలిరౌండ్‌లో అవసరమైన మెజార్టీ సాధించిన వ్యక్తి గెలిచినట్టుగా ప్రకటిస్తారు. అందరికన్నా తక్కువ ఓట్లు వచ్చిన వాళ్లను తొలగిస్తారు. ఆ ఓట్లను ఎమ్మెల్యేల నిర్ణయం ప్రకారం మిగతా అభ్యర్థులకు బదిలీ చేస్తారు. అన్ని వేకెన్సీలు భర్తీ అయ్యేంత వరకూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

ఏదో ఒక చోట కేసులు బయటపడుతున్నాయి. ప్రభుత్వం వెల్లడిస్తున్న గణాంకాలు ఒకలా ఉంటే, క్షేత్ర స్థాయిలో డేటా మరోలా ఉంటోంది. వ్యాధికారక బ్యాక్టీరియా, వైరస్ లేదా ప్రోటోజోవా తదితర రోగకారక క్రిముల మూలాలు రోజుల కొలదీ మురుగునీటిలో పొంచి ఉండి మను గడ కొనసాగిస్తుంటాయి. వివిధ రకాల ఈ వ్యాధికారిక క్రిముల గుట్టు కనుగొనడానికి వ్యర్థ జలాల ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ లేదా పర్యావరణ పర్యవేక్షణ ఎంతో దోహదం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ప్రజల నివాస ప్రాంతాల్లో వాడుక నీరుగా ప్రవహించే మురుగు నీటిని ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా పరీక్షిస్తే వీటి వ్యాప్తి ఏ స్థాయిలో ఉందో నికరంగా తెలుస్తుందని పరిశోధకులు సూచిస్తున్నారు. దీనికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చించడం కానీ లేబొరేటరీ వంటి భారీ పరికరాల అవసరం కానీ అంతగా ఉండదు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ విధానం ఎంతో మేలు చేస్తుంది. ఈ బ్యాక్టీరియా ఉనికిని లేబొరేటరీ పరీక్షల ద్వారా తెలుసుకోడానికి ముందు ప్రజల వాడుక మురుగు నీటిని పరీక్షిస్తే ఆయా ప్రాంతాల్లో వైరస్ ఉనికి ఏ స్థాయిలో ఉందో ప్రాథమికంగా తెలుస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. పోలియో వైరస్‌ను కనుక్కోడానికి దాదాపు ప్రతి దేశం లోనూ ఇదే పద్ధతిని కొన్ని దశాబ్దాలుగా వినియోగించడం పరిపాటిగా సాగుతోంది. మానవ మలినాల మురుగు నీటి నుంచి పోలియోను కచ్చితంగా కనుక్కోగలిగినప్పుడు ఇతర వ్యాధి కారక బ్యాక్టీరియా లేదా వైరస్‌ను కనుక్కోగలగడం ఏమంత కష్టం కాదని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. సార్క్ కొవిడ్ 2 వైరస్ నుంచి కొత్త వేరియంట్ల వరకు వీటి వ్యాప్తిని కనుక్కోడానికి మురుగు నీటి నమూనాల పరీక్ష ఉపయోగపడుతోందని రెండేళ్ల క్రితమే నిర్ధారణ అయింది. ఉదాహరణకు బెంగళూరులోని టాటా ఇనిస్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ (టిటిఐజిఎస్) చాపకింద నీరులా విస్తరిస్తోన్న ఎక్స్ బిబి.1.16 ఒమిక్రాన్ వేరియంట్‌ను 2022లో బెంగళూరు నగరంలో కనుగొనగలిగారు. 2022 డిసెంబర్ 25న ఎక్స్ బిబి.1.16 ఒమిక్రాన్ జన్యుశ్రేణిని దేశంలో కనుగొనగా, 2022 డిసెంబర్ 1 నుంచి 2023 ఏప్రిల్ 8 వరకు 2856 జన్యుశ్రేణుల ద్వారా ఈ వైరస్ మూలాలను పుణె బిజె మెడికల్ కాలేజీకి చెందిన పరిశోధక బృందం కనుగొనగలిగింది. ఆ సంవత్సరం ఫిబ్రవరిలో 9.3 శాతం వరకు ఉన్న ఈ వైరస్ ఏప్రిల్ మొదటి వారానికి 79.17 శాతానికి పెరిగింది.మార్చి నుంచి ఏప్రిల్‌లో 12,591 వరకు ఈ వైరస్ కేసులు పెరగ్గా, రోజువారీ పాజిటివ్ రేటు 4.39% వరకు ఉన్నట్టు ఆర్‌టిపిసిఆర్ పరీక్షల ద్వారా తేలింది.దీనికి భిన్నంగా పర్యావరణ పర్యవేక్షణలో భాగంగా బెంగళూరులోని 28 సూయెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నుంచి టాటా ఇన్‌స్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ (టిఐజిఎస్) నమూనాలను సేకరించి పరీక్షించింది. దీంతో బెంగళూరు నగరంలో వైరస్ వ్యాప్తి నికరంగా ఏస్థాయిలో ఉందో తేలింది. 28 సూయెజ్ ప్లాంట్ల నుంచి వారానికి ఒకసారి ఒక నమూనా వంతున సేకరించి పరీక్షించారు. మురుగునీటిలో పొంచి ఉన్న వైరస్ ఆర్‌ఎన్‌ఎ పోగులు మార్చి మొదటి నుంచి పెరుగుతూ ఏప్రిల్ 1 నాటికి అత్యంత గరిష్ఠ స్థాయికి చేరాయని బయటపడింది. ఈ స్థాయిలో ప్రతి మిల్లీలీటరు మురుగునీటిలో 80,000 వైరస్ కాపీలు కనిపిం చడంతో బెంగళూరు నగరం మట్టుకు కొన్ని వేలమంది వైరస్ బాధితుల య్యారని నిర్ధారణ అయింది. తాము మురుగునీటిలో వైరస్‌తాలూకు ఆర్‌ఎన్‌ఎ పోగులు మాత్రమే కనుగొన్నాం తప్ప వైరస్ పోగు కాదని టిఐజిఎస్ డైరెక్టర్ రాకేష్ మిశ్రా వెల్లడించారు. ఒకరికి సోకితే 10 మిలియన్ కాపీలను వ్యాపింప చేస్తారని అంచనాగా చెప్పారు. ప్రతి ప్లాంట్‌లో ప్రాసెస్ చేసిన మురుగునీటి పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఎంత మందికి వైరస్ సోకిందో సులువుగా లెక్కగట్టవచ్చు. దీన్ని బట్టి 2022 జనవరిలో కొవిడ్19 వేవ్ ఉద్ధృతంగా వ్యాప్తి చెందడానికి బిఎ.1,బిఎ.2 ఒమిక్రాన్ వేరియంట్లు దోహదం చేశాయని పరిశోధకులు వివరించారు. దేశం మొత్తం మీద 2022 మార్చి ఏప్రిల్ మధ్య కాలంలో ఎక్స్ బిబి.1.16 ఒమిక్రాన్ వ్యాప్తి చాలా జోరుగా సాగింది. బెంగళూరు నగరం మొత్తం మీద ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నందున, నగరంలో ఏ ప్రాంతంలో వైరస్ బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారో వైరస్ సంఖ్యను బట్టి చెప్పవచ్చని డాక్టర్ రాకేష్ మిశ్రా చెప్పారు. మురుగునీటి పరీక్ష నగరంలో ఇన్‌ఫెక్షన్ల మౌలిక చిత్రాన్ని చెప్పగలుగుతుంది. దీని బట్టే పౌర పాలనా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయవచ్చు. బయటపడకుండా అంతర్లీనంగా ఏ కొత్త వైరస్ వ్యాపించినా మురుగునీటి పరీక్షతోనే దాని ఉనికి తెలిసిపోతుంది. రోజువారీ పరీక్షలతో నిమిత్తం లేకుండా, లక్షణాలు కనిపించినప్పటికీ పరీక్షలు చేయించుకోడానికి కొందరు వెనుకాడుతుంటారు. పైకి కనిపించని (అసింప్టమేటిక్) లక్షణాలతో కొందరుండగా, కొన్ని లక్షణాలు మాత్రమే కనిపించే (ఒలిగోసింప్టమేటిక్ ) కేసులు కూడా ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యర్థ జలాల పరీక్ష అన్నది పర్యావరణ పర్యవేక్షణలో అత్యంత కీలకమైనది. దీనివల్ల ఒనగూడిన పెద్ద ప్రయోజనం ఏమంటే వైరస్ సోకిన వారు పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవడం కానీ, పరీక్ష సౌకర్యాలు కల్పించవలసి రావడం కానీ అక్కర లేదు. అలాగే మురుగునీటిలో ఆర్‌ఎన్‌ఎ పోగుల్ని పరీక్షించడం కూడా సులువే. కరోనా మహమ్మారి ముమ్మరంగా వ్యాపిస్తున్న సమయంలో అభివృద్ధి చెందిన దేశాల పరిశోధకులు వ్యర్థ జలాల పరీక్షల ద్వారా మంకీపాక్స్, ఇన్‌ఫ్లుయెంజా, కలరా వంటి వ్యాధుల ఉనికిని తెలుసుకోగలిగారు. గత ఏడాది నవంబర్‌లో జర్నల్ సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్‌లో ప్రచురించిన పరిశోధన పత్రంలో అమెరికాకు చెందిన పరిశోధకులు డెంగ్యు, మలేరియా, జికా, టైఫాయిడ్ తదితర వైరస్‌లను కనుక్కోడానికి వ్యర్థ జలాల పరీక్షలను ముమ్మరం చేయడం అత్యంత అవసరమని ప్రతిపాదించారు. అయితే అమెరికా, ఐరోపా దేశాల్లో డెంగ్యూ కేసులు అంతగా ఉండవు. ఈ నేపథ్యంలో భారత్ వంటి ఉష్ణమండల దేశాల్లో కేవలం మానవ విసర్జిత వ్యర్థ జలాల ద్వారానే మలేరియా, డెంగ్యూ కేసులనన్నిటినీ అంచనా వేయగలమని ఒక నిర్ధారణకి రాలేం. డెంగ్యూ విషయంలో మనుషులు విసర్జించిన మలినాల ద్వారా వైరస్ రావడం చాలా తక్కువ.

బద్వేలు యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: బద్వేల్ పట్టణంలో 954 -969 - 979 సర్వే నెంబర్లు చాలా కీలకమైనవి బద్వేలుకు పొరుగునే ఉన్న గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ పొలం కు సంబంధించినవి ఈ సర్వే నంబర్లు బద్వేలు పట్టణంలో అధిక శాతం ప్రభుత్వ ఇంటి స్థలాలు భూములు మడకలవారిపల్లె రెవెన్యూ పొలంలో ఉంటాయి ఈ సర్వే నంబర్లలో ఎప్పుడో రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఇంటి పట్టాలకు నకిలీ పట్టాలు పుట్టుకు వచ్చాయి ఈ నకిలీ పట్టాలు ఎవరు తయారు చేశారు అనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఈ నకిలీ పట్టాల కారణంగా అసలు హక్కుదారులు అన్ని విధాలుగా ఇబ్బందులు నకిలీ ఇంటి పట్టాలుఅడ్డుపెట్టుకొని హక్కుదారులను అనేక విధాలుగా బెదిరింపులకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు ఈ విషయం కూడా అందరికీ బాగా తెలుసు నకిలీ ఇంటి పట్టాలు తయారుచేసిన వారిలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు కార్యకర్తలు ఉండడం విశేషం అసలు ఇంటి పట్టా కలిగిన వారు తమకు న్యాయం చేయాలని బద్వేలు అర్డిఓ తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు ఎప్పుడో 20. 25 సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులు అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది రెవిన్యూ అధికారులు సర్వే చేయించుకపోవడం పట్టాలు ఇచ్చిన ప్రాంతం పట్టణానికి దూరంగా ఉండడం అక్కడికి పోయే పరిస్థితులు లేకుండా పోవడం ఒక కారణంగా మరొక ఇంటి పట్టాలు పొందిన వారు ఆర్థికంగా లేకపోవడంతో వాటిని అలాగే వదిలేశారు ఇప్పుడు ఈ సర్వే నెంబర్లలోని ఇంటి స్థలాలు పట్టణాలు మాధురి తయారయ్యాయి దీంతో అక్కడి ఇంటి స్థలాలకు భారీ డిమాండ్ ఏర్పడింది దీంతో నకిలీ పట్టాలు పుట్టుకు వచ్చాయి అక్కడ ప్రైవేట్ పాఠశాలలు భారీ భవనాలు నిర్మించారు దీంతో అక్కడ మూడు సెంట్ల స్థలము కూడా లక్షల రూపాయలు పలుకుతుంది చాలావరకు నకిలీ ఇంటి పట్టాలు అడ్డుపెట్టి చాలా ఇంటి స్థలాలు విక్రయించారు ఇప్పుడు కూడా అదే జరుగుతుంది ప్రధానంగా 954 సర్వే నెంబర్ లో పెద్ద స్థాయిలో నకిలీ పట్టాలు ఉన్నట్లు సమాచారం ఈ విషయాన్ని అధికారులు కూడా ప్రవేట్ సంభాషణలో అంగీకరిస్తున్నారుపట్టా ఒకరిది ఆక్రమించి ఏదేచ్ఛగా ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు బద్వేల్ పట్టణం సిద్ధవటం ప్రధాన రోడ్డులోని మహమ్మద్ కాలనీలో గతంలో రెవిన్యూ అధికారులు ఒక మహిళకు ఇంటి పట్టా ఇచ్చారు ఈ కాలనీలో గత కొద్ది రోజులుగా నకిలీ ఇంటి పట్టాలు రాజ్యమేలుతున్నాయి అందులో భాగంగా అ మహిళకు ఇచ్చిన మూడు సెంట్లు ఇంటి స్థలం ఆక్రమించి గత కొద్ది రోజులుగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు మహమ్మద్ కాలనీ ఇప్పుడు చిన్న పట్టణంగా తయారైంది భారీ భవంతులు నిర్మించారు ఒకప్పుడు మూడు సెంట్లు ఇంటి స్థలం పదివేల రూపాయలకు మించి ఉండేది కాదు ఇప్పుడు అదే స్థలం లక్షల రూపాయలు పలుకుతుంది దీంతో భూముల కబ్జాదారులు చేస్తున్న వ్యాపారాలు కూడా మూసివేసి నకిలీ ఇంటి పట్టాలు తయారు చేస్తున్నారు మహమ్మద్ కాలనీ బద్వేలు గోపవరం మండలాల రెవెన్యూ పరిధిలో ఉంది. అందులో భాగంగా బద్వేల్ మండలం చిన్నంపల్లి రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 1581 లో ప్లాట్ నెంబర్ 284 మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చారు కానీ సర్వే చేయకపోవడంతో హక్కుదారునికి ఆర్థిక పరిస్థితి బాగా లేక ఇంటి నిర్మాణం చేయలేదు దీన్ని ఆసరాగా తీసుకున్న కబ్జాదారులు అ స్థలంలో నకిలీ ఇంటి పట్టా సృష్టించి ఇంటి నిర్మాణం చేపట్టారు ఇంత జరుగుతున్న బద్వేలు రెవెన్యూ అధికారులు స్పందించలేదు 954 969.970 1581 సర్వేనెంబర్లలో దాదాపు ఇదే పరిస్థితి నీ బండి గతంలో ఇంటి పట్టా పొందిన హక్కుదారులు ఇప్పటికే బద్వేలు అర్డీవోకు ఫిర్యాదు చేశారు విషయంలో అర్డిఓ యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టనున్నారు మమ్మద్ కాలనీలో చాలాకాలంగా నకిలీ ఇంటి పట్టాల రాజ్యం ఉంది దారి కూడా ఆక్రమించి నిర్మాణాలు చేశారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.

# కొత్త జిల్లాలతో తీరని సమస్యలు

## కనీస రహదారికినోచుకోని పల్లెలు

ఆదిలాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల ప్రజలు నేటికీ రహదారి సౌకర్యానికి నోచుకోవడం లేదు. మంచినీటి కోసం గిరిజన గ్రామాలు అల్లాడుతున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల సమస్యలు దూరం కాలేదు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించే ముందు ప్రజల అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాను ఏర్పాటు చేసినా సమస్యలను మాత్రం పరిష్కరించలేకపోయింది. నేటికీ అనేక గ్రామాలకు కాలిబాటలు కూడా లేవు. దీంతో ఇతర గ్రామాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా, పంటలను విక్రయిద్దామన్నా కొండలను ఎక్కి దిగాల్సి వస్తుంది. రహదారి, తాగునీరు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్తగా ఏర్పడ్డ ఈ జిల్లాలో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని స్థానిక గిరిజన సంఘాలు కోరుతున్నాయి. అనేక గిరిజన గ్రామాల్లో నేటికీ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఇలాంటి గ్రామాల్లో అభివృద్ధి మాటెలా ఉన్నా అక్కడికి చేరుకోవడానికి దారులు కూడా లేవు. గిరి ప్లలెలకు రహదారి, విద్యుత్తు సౌకర్యం కల్పించ డానికి కృషి చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు. అయా గూడాల్లోని గ్రామాల్లో నేటికీ బోరు మాత్రమే ప్రజల నీటి అవసరాలను తీరుస్తోంది. అనేక గ్రామాల్లో ఇప్పటికీ చెలిమెలు, వాగు నీటితోనే గొంతు తడుపుకొంటున్నారు. గిరిజనుల గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరవయ్యాయి. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంతో పలుచోట్ల గ్రామీణులు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. దట్టమైన అడవుల్లో, మొనదేలిన రాళ్ల మధ్య నడుస్తూ బతుకుపోరాటం చేస్తున్నారు. చినుకు పడితే కాలు తీసి ముందుకు వేయలేని విధంగా బురద దారులు, వంతెనలు లేని అనేక గ్రామాల ప్రజలు వర్షాకాలం బాహ్య ప్రపంచానికి దూరం అవుతున్నారు. విద్యుత్ వెలుగులు, తాగు నీరు, రహదారులు వంటి సదుపా యాలు కొరవడిన గ్రామాల్లో ప్రజలు అవస్థలుపడటం పరిపాటిగా మారింది. ఓటర్లుగానే తప్పితే మనుషు లుగా తమను నాయకులు గుర్తించడం లేదంటూ గిరిజనులు వాపోతున్నారు. కొండకొనలతో సహజీవనం చేస్తూ, మౌలిక సదుపాయాలు కొరవడి అభివృద్ధికి అమడదూరంలో ఉన్న పల్లెలపై నేతలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గ్రామాలు ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ విద్యుత్తు వెలుగులకు నోచుకో లేదు.

# సర్పంచుల పదవీకాలం పొడిగిస్తారో ఎన్నికలు నిర్వహిస్తారో తేల్చుకోండి




***రైతులకు ఇబ్బందులు కలిగేలా చేస్తే సహించేది లేదు***

***సర్పంచ్లకు ఘన సన్మానం***

***హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి***

హుజురాబాద్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ఈనెల 31న ముగియనుండడంతో పదవి కాలం పొడుగిస్తారా లేక ఎన్నికల నిర్వహిస్తారో తేల్చుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హుజరాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలంలో ఏర్పాటుచేసిన మండల ప్రజా పరిషత్తు కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారూ. మొన్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సర్పంచుల పదవీకాలం పొడిగించాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు గురికావద్దని, ప్రభుత్వ ఉద్యోగులు అధికారులు అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించే సమయానికి సమస్యలన్నిటిని పిన్ చేసి తన దృష్టికి తీసుకురావాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతులు ఇబ్బంది పడకుండా చివరి ఆయకట్టు వరకు నీళ్లు చాలా అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రైతులకు ఏదైనా ఇబ్బందులు తలెత్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. సర్పంచుల పదవీకాలం ముగియక ముందే గ్రామ కార్యాలయాలను ప్రారంభించాలని, ఇన్చార్జి మంత్రి నిర్ణయం తీసుకొని వెంటనే వాటి ప్రారంభోత్సవానికి అంగీకరిస్తే బాగుంటుందని అన్నారు. ఈనెల 31న సర్పంచుల పదవీకాలం ముగుస్తుందని గ్రామపంచాయతీలో భవనాలు ప్రారంభోత్సవానికి మంత్రి సహకరిస్తే సర్పంచుల కల కూడా నెరవేరుతుందని అన్నారు. 200 యూనిట్లలోపు కరెంటు వాడుకుంటున్న ఎవరైనా సరే బిల్లు కట్టకుండా ఉండాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు మంత్రి కూడా బిల్లు కట్టవద్దని చెప్పిన వీడియో కూడా ఉందని ఎవరైనా విద్యుత్ విభాగం అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే ఆ వీడియో చూపించాలని అన్నారు. వినకపోతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యుత్ బిల్లుల విషయంలో కూడా అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని విజ్ఞప్తి చేశారు. అలాగే సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారిని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఘనంగా సన్మానించారు ఈ సమావేశంలో ఎంపీపీ రాణి, శ్రీకాంత్ జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణరావు, పిఎస్ సిఎస్ చైర్మన్ సంపత్, నాయకులు ఇంద్రసేనారెడ్డి సత్యనారాయణ రావు లతోపాటు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ లతోపాటు వివిధ విభాగాల్లోని అధికారులు పాల్గొన్నారు.

# సెంపాల్ స్కూల్ అన్యువల్ డే లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: గోదావరిఖనిలో గాంధీ నగర్ లో సెయింట్ పాల్ స్కూల్లో అన్యువల్ డే ఫంక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులు తమ సంస్కృతి ప్రదర్శనలతో అదరగొట్టారు విద్య సంస్కృతి కార్యక్రమంలో విద్యార్థులలో బహుమతులు ప్రధానం చేశారు విద్యార్థులను స్పోర్ట్స్ లో పాల్గొని విద్యతోపాటు ఉన్నంత స్థాయికి చేరుకునే విధంగా ప్రోత్సహించాలని వాళ్ళ తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కోరడం జరిగింది అదేవిధంగా విద్యలో స్పోర్ట్స్ లో ఏలాంటి సాయం కావాలన్నా మీకు అందుబాటులో నేను ఉంటాను మీ భవిష్యత్తు కోసం అన్ని విధాల సహాయ సహకారాలు నా వంతు ఉంటాయని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాణి ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# మిగిల్చిన ఉద్యోగాలు ఎక్కడో చెప్పండి

## ఇడి నోటీసులు వచ్చినప్పడల్లా కవిత డ్రామాలు మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ , విపక్ష బీఆర్‌ఎస్ మధ్య డైలాగ్ వార్ తీవ్రస్థాయికి చేరింది. ఉద్యోగాల కల్పన నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన కామెంట్లపై కాంగ్రెస్ పార్టీ విరుచుకుపడింది. లక్షల ఉద్యోగాలు ఇచ్చామని కవిత చెబుతున్నారు.. ఇఎక్కడ ఇచ్చారో మరి ఆ లెక్క చెప్పాలని డిమాండ్ చేసింది. ఈడీ నోటీసులు వచ్చిన ప్రతిసారి కవిత ఢిల్లీ వెళ్లి టెంట్ వేస్తారని ఆరోపించింది. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ పార్టీ చేయని పనులను 100 రోజుల్లో తమ పార్టీ చేయనుందని స్పష్టం చేసింది. గత ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంది. తాము డెవలప్ చేస్తే తట్టుకోలేక పోతుందని మండిపడింది. గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతలు భవాని రెడ్డి, సునీతా పాల్, జ్ఞాన సుందర్ మీడియాతో మాట్లాడారు. కెమెరాలు పెట్టుకొని, కార్మిక సంఘ అటోల్లో తిరుగతూ కేటీఆర్ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పీపుల్స్ అని, ప్రజల కోసం ఆలోచిస్తున్నారని సునీతా పాల్ అన్నారు. కేటీఆర్ మాత్రం ప్రజలని వాడుకుంటూ డ్రామాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఇంకా 50 రోజులు కాలేదన్నారు. కేటీఆర్ ప్రజల్లో తిరిగితే పదేళ్లలో ఏం చేశారని ప్రజలు అడుగుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ కోసం బీఆర్‌ఎస్ పని చేస్తోందని విమర్శించారు. అధికారం కోల్పోయాక బీఆర్‌ఎస్ నేతలు మతిస్థిమితం కోల్పోయారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ యాత్ర బీజేపీ మత రాజకీయాలకు వ్యతిరేకంగా సాగుతోందని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ వివరించారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నడూ ఒక్కటి కాలేవన్నారు. తాము అవగాహనతో ఉంటే తమ పార్టీ నాయకులపై ఈడీ కేసులు ఎందుకు అవుతాయని నిలదీశారు. వాళ్ళకు అవగాహన ఉన్నందునే లిక్కర్ కేసులో కవిత అరెస్ట కాలేదని చెప్పారు.

# స్మృతి వనంలో అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ కి వినతి

జోగులాంబ గద్వాల జిల్లా యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ రోడ్డులో ఉన్న స్మృతివనంలో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ బీయం. సంతోష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్ రావు మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన సంవత్సరంలో విధులు నిర్వహించిన అప్పటి జిల్లా కలెక్టర్ రజత్ కుమార్ షైనీ రాజీవ్ మార్గ్ రోడ్డులో స్మృతివనాన్ని ఏర్పాటు చేయించారని, 2018సంవత్సరం నుంచి నేటి వరకు అక్కడ చిన్నపిల్లలు ఆటలాడుటకు సంబంధించిన పరికరాలతోపాటు, పెద్దలకు ఓపెన్ జిమ్, పార్క్ సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇంకా పార్కులో మిగిలిన స్థలంలో యోగా కేంద్రం, స్త్రీ, పురుషులకు మరుగు దొడ్లు, బాత్రూమ్ సౌకర్యాలు, తాగునీటి వసతి, సీనియర్ సిటీజన్స్ డికేర్ సెంటర్, అందులో టీవి, దినపత్రికలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ని కోరారు.





హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: జిల్లాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో శిక్షణ, అనుభవం లేని ఉపాధ్యాయుల తోనే నెట్టుకొస్తున్నారని విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. కొన్ని పాఠశాలలు కేవలం పై మెరుగుల తో విద్యార్థులను అకట్టుకుంటున్నాయి. వేలల్లో ఫీజులు వసూలు చేసే ప్రైవేటు పాఠశాలల్లో కొన్నిటిలో మాత్రమే కనీస సామర్థ్యాలు కనిపించాయి. గురుకులాల ఏర్పాటుతో అక్కడ చదువుతున్న విద్యార్థులు ఇందులో చేరుతున్నారు. ఇక్కడ చేరిన విద్యార్థుల నైపుణ్యాలు పరిశీలించగా ఈ విషయాలు బయట పడుతున్నాయని పలువురు ఉపాధ్యాయులు వెల్లడించారు. ప్రైవేట్ పాటశాలల్లో విద్య మిధ్య అన్న నిజాన్ని అధికారులు గుర్తించారు. చాలాచోట్ల బట్టీ విధానం తప్ప పిల్లలకు అవగమయ్యే రీతిలో బోధించడం లేదని గుర్తించారు. పలు ప్రైవేటు పాఠశాలల్లో గైడ్లు, పుస్తకాలపైనే ప్రధానంగా అధారపడుతున్నట్లు గుర్తించారు. తాజాగా గురుకులాలు మొదలయ్యాక అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లను ఇందులో చేర్చడానికి అసక్తి చూపుతున్నారు. దీనికితోడు పైసా ఖర్చు లేదన్న భావనలో తల్లిదండ్రులు ఉన్నారు. ఇదే

మూల్యాంకనం(సీసీఈ)విధానాన్ని అమలుచేస్తున్నారు. ప్రధానంగా పదో తరగతి విద్యార్థులపై దృష్టిసారించగా అనేక లోపాలు బయటపడ్డాయి. నాలుగు భాగాలుగా నిర్వహించే నిర్మాణాత్మక మూల్యాంకనంలో అనేక లోపాలు కనిపించాయి. గతేడాది కంటే ఈ ఏడాది పరిస్థితి కొంత మెరుగుపడటం వూరటనిచ్చే అంశం. ప్రాక్టికల్ బోధనతో విద్యార్థుల్లో అలోచనలు, శక్తి సామర్థ్యాలు పెంచడం, భావాలను రాత, మాటల రూపంలో వ్యక్తీకరించేలా తీర్చిదిద్దేందుకు నిరంతర సమగ్ర మూల్యాంకనం(సీసీఈ) విధానాన్ని ప్రభుత్వం అమలుచేస్తోంది. ఇది జిల్లాలో సరిగ్గా అమలు కావటం లేదు. కనీస సామర్థ్యాలు లేక విద్యార్థుల్లో సృజనాత్మకత కరవైంది. నైపుణ్య సాధనలో వెనుకబడింది. ప్రభుత్వ పాఠశాలల్లో సంగ్రహణాత్మక మూల్యాంకనం అమలు బాగుందని గుర్తించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సీసీఈ విధానం అన్ని విధాలుగా అమలయ్యేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన డిజిటల్ తరగతుల నిర్వహణలోనూ ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇదంతఅ ఒక ఎత్తయితే చాలా ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను మెప్పించడానికి మార్కులు వేసి చూపుతున్నారు.



అంశాలపై చంద్రబాబు కసరత్తు చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా అభ్యర్థుల ఎంపికకు సంబంధించి చంద్రబాబు ఎక్కువగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే జనసేనతో కలిసి ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసిన తర్వాత అభ్యర్థుల జాబితా ప్రకటించాలని మొదట్లో అనుకున్నారు. సంక్రాంతి రోజు మొదటి విడత అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని పార్టీ వర్గాలు చెప్పాయి. సుమారు 35 నుంచి 40 స్థానాలకు సంబంధించిన అభ్యర్థులతో జాబితా విడుదల చేస్తారని తెలిపారు. అయితే అదికాస్తా వాయిదా పడింది. భోగి పండుగకు ఒకరోజు ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యారు చంద్రబాబు. ఇరువురు నేతలు సుమారు మూడు గంటలపాటు చర్చించారు. ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు అభ్యర్థుల ఎంపికపైనే ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలిసింది. అ తర్వాత టీడీపీ ఒక్కటే కాకుండా టీడీపీ అభ్యర్థులతో పాటు పదిమంది జనసేన అభ్యర్థులను కూడా ప్రకటిస్తారని.. ఇద్దరు నేతలు ఒకేరోజు ఈ ప్రకటన చేస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది. చివరకు ఇది కూడా వాయిదా పడుతూ వచ్చింది. తాజగా టీడీపీ-జనసేన మొదటి విడత అభ్యర్థల జాబితా విడుదల మరింత అలస్యం అవుతుందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.తెలుగుదేశం పార్టీ మొదటి విడత అభ్యర్థుల ప్రకటన మరింత అలస్యం అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీనికి పలు కారణాలున్నట్లుగా తెలుస్తోంది. టీడీపీతో పాటు జనసేనలోకి ఇతర పార్టీల నుంచి ఎక్కువ మంది నేతలు వచ్చి చేరుతుండటంతో పాటు ఒక్కో స్థానంలో అభ్యర్థులు కూడా ఎక్కువగా ఉండటం కారణంగా తెలుస్తోంది. కొన్ని స్థానాల్లో టీడీపీతో పాటు జనసేన అభ్యర్దులు కూడా రేసులో ఉండటంతో పాటు మరికొన్ని స్థానాల్లో టీడీపీ అశావహులు ఒకరికంటే ఎక్కవగా ఉండటం కూడా పార్టీకి ఇబ్బందిగా మారింది. దీంతో తెలుగుదేశం అశావహులు ఎక్కువగా ఉన్నచోట్ల చంద్రబాబు తిరిగి రీ సర్వేలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఇంచార్జిలు ఉన్నచోట కూడా టిక్కెట్లు అశించేవారు ఎక్కువగా ఉంటే వారిలో ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులపై ఐవీఆర్ ఎస్ సర్వే చేయిస్తున్నారు. అయా నియోజకవర్గాల్లో పార్టీ నేతలతో పాటు ప్రజల్లో ఎవరి మీద ఎక్కువ అభిమానం ఉంది, ఎవరికి మద్దతు ఎక్కువగా ఉందో అలాంటి వారిని ఎంపిక చేసేందుకు ఈ సర్వేలు నిర్వహిస్తున్నారని తెలిసింది. ఇలా చేసి అభ్యర్థులను ఎంపిక చేయడం ద్వారా రెండో అభ్యర్థి నుంచి వ్యతిరేకత ఉన్నప్పటికీ పార్టీకి పెద్దగా నష్టం ఉండదని అనుకుంటున్నారట. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిల మార్పు కూడా టీడీపీ జాబితా అలస్యానికి కారణం అని అంటున్నారు. సామాజిక సమీకరణాల ప్రకారం వైసీపీ ప్రకటించిన స్థానాల్లో అదే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చేలా మార్పులు చేయాల్సి వస్తుందని అంటున్నారు. దీని ప్రకారం ముందుగా అనుకున్న కొన్ని స్థానాల్లో సామాజిక సమీకరణాల ప్రకారం అభ్యర్థులను మారుస్తున్నారని తెలిసింది. ఈ కారణాలతో నే టీడీపీ జాబితా అలస్యం అవుతుంది. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో టీడీపీ-జనసేన జాబితా విడుదల చేసేలా రెండు పార్టీల నేతలు ముందుకెళ్తున్నట్లు తెలిసింది.

# వైసీపీలో కొత్త హుషారు



విజయవాడ, : ఉమ్మడి కృష్ణా జిల్లా వైసీపీలో కొత్త హుషారు కనపడుతోంది. నిన్నటి వరకూ అలకబూనిన మల్లాది విష్ణు కూడా పార్టీ నిర్ణయమే శిరోధార్యమని ప్రకటించడంతో బెజవాడలో మళ్లీ సత్తా చాటుతామని అ పార్టీ నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఈనెల 30 జిల్లా పార్టీ కేడర్‌తో సీఎం జగన్ నిర్వహించే సమావేశానికి సైతం భారీగా తరలివెళ్లేలా కసరత్తు చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉన్న ఉమ్మడి కృష్ణా జిల్లాలో గత ఎన్నికల్లో వైసీపీ దూసుకుపోయింది. ఈసారి కూడా గత ఎన్నికల ఫలితాలే పునరావృతం అయ్యేలా అధిష్టానం జిల్లాపై ముందు నుంచే ఫుల్ ఫోక్స్ చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో ముగ్గురు సిట్టింగ్‌లకు సీట్లు నిరాకరించింది వైసీపీ అధిష్టానం. పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి, తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్థానంలో కొత్త ఇంచార్జిలను నియమించింది.విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్థానంలో పక్క నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వెలంపల్లి శ్రీనివాస్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. పార్ధసారథి, రక్షణ నిధిలు పార్టీ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ.. మల్లాది విష్ణు మాత్రం మౌనంగా ఉండిపోయారు. వెలంపల్లికి సహకారం అందించేది లేనిది కూడా స్పష్టంగా చెప్పలేదు. విష్ణుతో పలుమార్లు వెలంపల్లి భేటీ అయినప్పటికీ అయన నుంచి ఎలాంటి హామీ రాలేదు. చివరకు సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధిపై వెలంపల్లి విజయవాడ కార్పొరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు కూడా మల్లాది హాజరుకాలేదు. దీంతో అసలు మల్లాది విష్ణు ఏం చేయనున్నారనే అనుమానం మొదలైంది. విష్ణు లేకుండానే సెంట్రల్ నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన వెలంపల్లి డివిజన్ పర్యటనలు మొదలుపెట్టారు. అప్పటికే విష్ణు వెంట ఉండే కార్పొరేటర్లు చాలామంది వెలంపల్లికి మద్దతు ప్రకటించారు. సెంట్రల్ నియోజకవర్గంలో తన కొత్త కార్యాలయం ప్రారంభోత్సవానికి విష్ణును వెలంపల్లి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి కొన్ని గంటల ముందు మల్లాది విష్ణు తన అనుచరులు,పార్టీ నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. వెలంపల్లికి సహకిరంచేది లేదని చాలామంది మల్లాదు సన్నిహితులు చెబుతున్నా.. మల్లాది విష్ణు మాత్రం మెట్టు దిగారు. పార్టీ నిర్ణయమే తనకు శిరోధార్యం అని కార్యకర్తలకు తేల్చి చెప్పారు. దీంతో మల్లాది మెత్తబడిపోయారు. అన్ని ఊహాగానాలకు చెక్ పెడుతూ వెలంపల్లి కొత్త కార్యాలయ ప్రారంభోత్సవానికి మల్లాది విష్ణు హాజరయ్యారు. పార్టీ కొత్త ఆఫీస్ వద్దకు వచ్చిన మల్లాది విష్ణు, వెలంపల్లి ఒకరినొకరు అప్యాయంగా అలింగనం చేసుకున్నారు. ఈ సీన్ తో సెంట్రల్ నియోజకవర్గ వైసీపీలో నెలకొన్న అన్ని గొడవలకు ఫుల్ స్టాప్ పడినట్లయ్యింది. ఇదే వేదికపై పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డితో పాటు ఎంపీ కేశినేని నాని, ఇతర ముఖ్య నేతలు కూడా ఉన్నారు. విష్ణుకు మరింత పెద్ద బాధ్యతలు అప్పగించనున్నట్లు సజ్జల చెప్పారు.మరోవైపు ఉమ్మడి కృష్ణా జిల్లాలో నూజివీడు, కైకలూరు మినహా మిగిలిన నియోజకవర్గాల ఇంచార్జిలు, పరిశీలకులతో రీజినల్ కోఆర్డినేటర్లు అళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈనెల 27 నుంచి సీఎం జగన్ రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో కేడర్‌తో సమావేశాలు ఏర్పాటు చేసారు. పలు జిల్లాల పార్టీ శ్రేణులను కలిపి ఒకచోట సమావేశం అవుతారు. దీంట్లో భాగంగా ఈనెల 30న ఏలూరులో వైసీపీ ప్రాంతీయ సదస్సు జరగనుంది. ఈ సదస్సులో ఉమ్మడి పశ్చిమ గోదావరి,ఉమ్మడి కృష్ణా జిల్లాల కేడర్‌తో సీఎం సమావేశం కానున్నారు. అ జిల్లాల్లోని నియోజకవర్గాల్లో ఉన్న గృహసారథులు, గ్రామస్థాయి ముఖ్య నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి పదివేల మంది పార్టీ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలని ఈ సమావేశంలో నేతలు దిశానిర్ధేశం చేశారు. కేడర్ ను సీఎం జగన్ దగ్గర చేసుకోవడం ద్వారా వచ్చే ఎన్నికల్లో గెలుపుపై వారికి దిశానిర్ధేశం చేస్తారని అ పార్టీ నేతలు చెప్పారు. సీఎం జగన్ ప్రాంతీయ సమావేశానికి ముందు జిల్లాలో మొత్తం పరిస్థితులు చక్కబడ్డాయని వారు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 స్థానాల్లో మొత్తం 14 స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. తిరిగి వచ్చే ఎన్నికల్లో కూడా ఇదే రిపీట్ చేస్తామని ధీమా వ్యక్తంచేస్తున్నారు అ పార్టీ నేతలు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి...

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ





పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ప్రజల అర్జీలను స్వీకరించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని పద్మావతి కాలనీ శారద నగర్ కు చెందిన అలెగం రమేష్ మల్కాపూర్ శివారు సర్వే నెంబర్ 102లో తప్పుడు హద్దులు రోడ్ల అక్రమణకు సంబంధించిన రిజిస్ట్రేషన్ గురించి ఫిర్యాదు చేయగా, రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి మండలం మూలసాల గ్రామానికి చెందిన కే. సుదర్శన్ తన కుమారుడు తనను పోషించకపోవడం గురించి ఫిర్యాదు చేయగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో సి.హెచ్. మధుసూధన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ ఏర్పాటు

**ముథోల్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 29:** మండల కేంద్రమైన ముథోల్లోని నాగార్జున నగర్ బుద్ధ విహార్ ఆవరణలో సోమవారం మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతన్న యాదవ్, ఉపాధ్యక్షులుగా ఖాలీద్ పటేల్, దేవోజి భూమేష్ ప్రధాన కార్యదర్శిగా తాటివార్ రమేష్, గౌరవ అధ్యక్షులుగా గుంజలోల్ల నారాయణ, ఎజాదుద్దీన్, కోశాధికారిగా సాయన్న, సంయుక్త కార్యదర్శి కోరిపోతన్న, అధికార ప్రతినిధులుగా విశ్వంబర్, లక్ష్మణ్, రాహుల్, సంగోళ్ల పోతన్న, బలోల్ల బాబులను ఎన్నుకున్నారు. ఏప్రిల్ 11 లోపు మాహత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. దేశంలోని అన్ని వర్గాలకు మార్గదర్శకులుగా మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఎంపిటిసి సరళ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ అనిల్, కో-ఆప్షన్ సభ్యుడు ఖాలీద్, నాయకులు గంగాధర్ చందనే, నారాయణ వాగ్మరే, కెర్బా వాగ్మరే, మదన్ మోరే, అశోక్ వాగ్మరే, ఇమ్రాన్, యూనిస్, మనోరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన పూర్వ విద్యార్థులు

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: సింగరేణి విద్యార్థుల మహాసమ్మెలనం 11మెన్ కమిటీ అధ్వర్యంలో సింగరేణి విద్యార్థుల కు స్టడిమెటరియల్ ను బెల్లంపల్లి ఏరియా జి ఎం రవి ప్రసాద్ పంపిణి చేశారు.గత సంవత్సరం జనవరి 29న గోలేటి సింగరేణి పాఠశాల మహాసమ్మేళనం (1983-2023) ఎస్ ఎస్ సి బ్యాచ్ ల అధ్వర్యంలో నిర్వహించారు. సంవత్సరం పూర్తిఅయినా సందర్భంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ముందుగా పి ఎం రెడ్డిమల్ల తిరుపతి కేకు కట్ చేసి విద్యార్థుల కు తినిపించారు. పూర్వ విద్యార్థులు బోగే ఉపేందర్, కోట సుధాక్కార్, గోలేం వెంకటేష్, మారం శ్రీనివాస్, రాజబాబు , ఎం ఎస్ రాజు, వేణుగోపాల్, రవికుమార్, నరేష్ మల్లేష్ లు ఉన్నారు.

# దుబారా పథకాలపై సమీక్షలేవీ

## ఉచిత పథకాలతో వేలకోట్లు వృధా
## అప్పుల భారం పట్టించుకోని పాలకులు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: ప్రత్యేక తెలంగాణ ఏర్పడక ముందు నీళ్లు..నిధులు.. నియామకాలు అంటూ ఊదరగొట్టిన కెసిఆర్..తన పాలనా కాలంలోతెలంగాణలో ఈ మూడు లక్ష్యాలు నెరవేరాయని, బంగారు తెలంగాణ అయ్యిందని ప్రకటించుకున్నారు. కానీ కొత్త ప్రభుత్వం వచ్చాక కానీ తెలియలేదు.. తెలంగాణను అప్పుల కుప్పగా చేశారని.. తెలంగాణ అంతా బంగారుమయం అయ్యిందన్న భావనలో ప్రజల్లో భ్రమలు కల్పించారు. అడక్కుండానే కాళేశ్వరం కట్టి అది ప్రజలకోసమే అన్నారు. అలాగే ఉచిత విద్యుత్ దుబారాను అరికట్ట లేదు. రైతుబంధు ముసుగులో వేలకోట్ల దుర్వినియోగాన్ని అపలేదు. దళితబంధు పేరుతో వందలకోట్లు పంచిపెట్టేశారు. రూపాయికే కిలో బియ్యం పథకం దుబారాను ఏ ప్రభుత్వం కూడా అరికట్టడం లేదు. కాంగ్రెస్ కూడా దీనిని కదుపుతుందా లేదా అన్నది చూడాలి. రైతులు గిట్టుబాటు ధరలు కావాలన్నా..ధాన్యం కొనుగోళ్లు చేయాలన్నా సవాలక్ష కొర్రీలు పెడుతున్నారు. అంటే పథకాలన్నీ ఓట్లను రాల్చేలా ప్రవేశ పెట్టడం నేర్చుకున్నారు. ధనిక రాష్ట్రం కాస్తా ఇప్పుడు అప్పుల ఊబిలో మునిగిందని తెలుసుకునే వరకు సమయం మించిపోయింది. ఉచిత పథకాలతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా పాలకులు మేల్కోవడం లేదు. ఇక్కడ కెసిఆర్, ఎపిలో జగన్ చేతికి ఎముక లేదన్న చందంగా అటుఇటుగా ఒకే తరహా పథకాలతో ప్రజల్లో దానకర్ణుడిలా పోజులు పెడుతున్నారు. ప్రత్యేక విమానాల్లో విహరించడం మొదలు అధికారం కోసం ప్రజల డబ్బును నీళ్ల ప్రాయంగగా ఖర్చు చేస్తున్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే దళితబంధు పథకాన్ని ప్రారంభిం చారు. దళితబంధు మాత్రమే కాదు.. రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్తు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, పంటరుణాల మాఫీ, రైతుబీమా.. కిలో రూపాయికే బియ్యం వంటివన్నీ ఉచిత పథకాలే. ఎన్నికల సందర్భాల్లోనో, ఇతర రాజకీయ పరిస్థితుల్లోనో ప్రజలను ఆకర్షించేందుకు కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు అమలు చేస్తున్నవే. వీటిలో అనుత్పాదక ఉచిత పథకాలతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు దాదాపుగా మూడు అరు లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఉచిత పథకాల నిధుల భారంతో భారం తడిసి మోపెడు అవుతోంది. నగదు బదిలీలు అంతాఇంతా కాదు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా వేల కోట్ల రూపాయలతో కొత్త కొత్త పథకాలు తెరమీదకు తెస్తోంది. కేసీఆర్ రాక ముందు కూడా రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ఉన్నాయి. వాటికి కేసీఆర్ జోడించిన కొత్త పథకాల బరువు ఏటా రూ. 45 వేల కోట్ల పైమాటేనని లెక్కలు చెబుతున్నాయి.. రైతులకు పెట్టుబడి సాయం చేయాలన్న ఉద్దేశంతో 'రైతుబంధు' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఎకరానికి రూ. 10 వేలు ఇచ్చారు. ఏడాదికి రూ. 14 వేల కోట్లకు పైగానే ఖర్చవుతోంది. దీనికి ఎలాంటి పరిమితులు విధించకపోవడంతో వేలకోట్లు దుబారా అయ్యాయి. వందల ఎకరాలున్న అసాములు కూడా అర్థిక సాయానికి అర్హులే అన్నట్లుగా పథకం సాగింది. పరిమితి విధించాలంటూ చాలాకాలం నుంచి డిమాండ్లు ఉన్నా పట్టించుకోలేదు. మంత్రి మల్లారెడ్డి కూడా తనకు 600 ఎకరాలున్నాయంటూ ప్రకటించారు. ఇలాంటి మోతుబరి కూడా రైతుబంధును మెక్కేశారు. రైతుబంధును ఎలాగైనా ముందుకు నడిపించే పట్టుదలలో వ్యవసాయ రంగానికి సంబంధించిన ఇతర సబ్సిడీ పథకాలను కొండెక్కించి, రైతు బంధుకు మళ్లించారు. ఉచిత విద్యుత్ భారం ప్రభుత్వంపై పలు రెట్లు పెరిగింది. 10 బోర్లు ఉన్న పెద్ద రైతులకు కూడా ఉచి త విద్యుత్తు అందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్న ఉదయిస్తోంది. పేద యువతుల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి కింద ఏటా 3 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. దళితబంధు మరో ఉచిత నగదు పంపిణీ పథకంగా చూడాలి. ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల నగదును పంపిణీ చేసారు. పథకాల కోసం చేస్తున్న అప్పులు, వడ్డీల సంగతి సరేసరి. దాంతో ఇతర పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బులకు కటకట ఏర్పడింది. దీనికితోడు నిరుద్యోగ సమస్య వెన్నాడుతోంది. కిలో రూపాయి బియ్యం పథకం, రైతుబంధు తదితర పథకాలను తక్షణం సమీక్షించాల్సిన సమయం అసన్నమైంది. లేకుంటే మరింత అర్థిక బారం తప్పేలా లేదు.



అయోధ్యలో ప్రవహిస్తున్న పవిత్రమైన సరయూ నది ఒడ్డున లక్షలాది మంది హిందువుల విశ్వాసం, ఐక్యత, పోరాటానికి చిహ్నంగా దివ్యమైన రామమందిరం వెలిసింది. ఈ రామమందిరం భారతీయుల అద్వితీయమైన స్ఫూర్తికి నిదర్శనం. రాజకీయాలకు అతీతమైన స్ఫూర్తిని రామమందిరం కైవసం చేసుకుంటున్నది. అయితే మందిరం నిర్మాణ ఘనతలో సింహభాగం బీజేపీకే దక్కుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రత్యేకమైన ఈ శుభ సందర్భాన్ని మనం సంబురంగా జరుపుకొంటున్న ఈ తరుణంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు రామమందిరం నిర్మాణంలో కీలకపాత్ర పోషించారనే విషయాన్ని మననం చేసుకోవాలి. 1986లో అయోధ్య వివాదాస్పద స్థలం గేట్లు తెరిచిన నాటి నుంచి 1989లో రాజీవ్‌గాంధీ హయాంలో శిలాన్యాస్ చేయడం వల్ల రామజన్మభూమి అంశం తెరపైకి వచ్చింది. 1992లో అయోధ్య వివాదం పతాకస్థాయికి చేరుకున్నప్పుడు మరింత ముదరకుండా చూసుకున్నది పీవీనే. 'మనం బీజేపీతో యుద్ధం చర్చలు విఫలమైతే సుప్రీంకోర్టు నిర్ణయమే అందరికీ ఆమోదయోగ్యం కావాలని తన ప్రసంగంలో స్పష్టం చేశారు. 1992లో కరసేవకులు చేసిన దాడిలో బాబ్రీ మసీదు నేలమట్టం అయింది. సెక్యులర్ పార్టీలని చెప్పుకొనే కొన్ని పార్టీల నుంచి ఆ సమయంలో పీవీ విమర్శలు ఎదుర్కొన్నారు. 'నోరు మెదపకుండా, ప్రేక్షకుడిగా చూస్తున్నందునే' ఈ ఘటన జరిగిందని పీవీపై ఆ పార్టీలు విరుచుకుపడ్డాయి. బాబ్రీ ఘటనలో పీవీ ప్రమేయం లేదని, స్వాతంత్ర్యంతర్వాత జరిగిన అత్యంత సిగ్గుచేటు ఘటన ఇదేనని సుప్రీంకోర్టు పేర్కొంది. అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కల్యాణ్‌సింగ్‌ను దోషిగా సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించింది. అయినప్పటికీ పీవీపై విమర్శల పరంపర ఆగలేదు. ఆయన ఏ తప్పూ చేయలేదని, రాజ్యాంగం ప్రకారమే నడుచుకున్నారని లిబర్హాన్ కమిషన్ స్పష్టం చేసి ఆయనకు క్లీన్‌చిట్ కూడా ఇచ్చింది. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్యనే ఎంతో ముందుచూపుతో ఆర్డినెన్స్ ద్వారా అయోధ్యలో 67 ఎకరాల భూమిని పీవీ నరసింహారావు సత్వరమే స్వాధీనం చేసుకున్నారు. ఆర్డినెన్స్‌లో ఆ స్థలాన్ని సున్నితమైన ప్రాంతంగా పేర్కొనడం గమనార్హం. ఈ

విమర్శలను పక్కనపెడితే, 67 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునేందుకు పీవీ చేసిన కృషిని తక్కువ చేసి చూడలేం. అలాగే, అన్ని వర్గాలను చర్చల్లో పాల్గొనేటట్టు చేయడంలో ఆయన పోషించిన క్రియాశీలక పాత్ర, వ్యవహార నైపుణ్యం కీలకమని చెప్పాలి. అయోధ్య వివాదం సంక్లిష్టతలను తొలగించి ఈ రోజు మనమంతా సంబురాలు జరుపుకొంటున్న భవ్య మందిరానికి పునాదులు వేసింది ఆయనే. వేలమంది సంతులు, సాధువులతో జరిపిన సమావేశాలు, ముస్లిం మతపెద్దలతో గంటలపాటు జరిపిన సమాలోచనలు ఆయన అంకితభావానికి అద్దం పడతాయి. రెండు నాల్కల రాజకీయ ధోరణుల నడుమ, నిజమైన రాజనీతిజ్ఞునిగా పీవీ నరసింహారావు నిష్కళంకంగా నిలుస్తారు. పీవీ లౌకిక విలువలు, రామమందిర నిర్మాణం పట్ల చెక్కుచెదరని అంకితభావం.. మతాన్ని, రాజకీయాలను వేరుచేసి చూసే సునిశిత దృక్పథం ఆయన నాయకత్వ ప్రతిభకు సాక్ష్యాలుగా నిలుస్తాయి. ఒక నూతన చరిత్ర ఆవిష్కృతమవుతున్న వేళ భవ్యమందిరం కోసం దార్శనిక నేతగా పీవీ చేసిన కృషిని మనం స్మరించుకుందాం. రాజకీయ నాటకాలకు అతీతమైన ఆలోచనాధోరణి గల ఆయనకు నివాళులర్పిద్దాం.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా మహనీయుల చరిత్రకు ప్రజలకు తెలియనివ్వలేదన్నారు. ఈ దేశానికి చదువులు నేర్పిన సరస్వతీ దేవి సావిత్రిభాయి పూలే అని ఆయన కొనియాడారు. చదువుల కోసం ఈ దేశానికి ఎంతగానో కృషి చేసిన జ్యోతిబాపూలే, సావిత్రిభాయి పూలే విగ్రహాలను తప్పకుండా అసెంబ్లీలో ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. కవిత ఆలోచనను తాము కూడా బలపరుస్తూ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులతో సంతకాలు సేకరించిన విగ్రహాలను ఏర్పాటు చేయాలని అసెంబ్లీ స్పీకర్‌కు అందజేస్తామన్నారు. భారత జాగృతి అధ్యక్షురాలు కవిత ఇచ్చే విజ్ఞప్తులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేయాలమన్నారు. మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహంతో పాటు సావిత్రిభాయి పూలే విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌లను ఆయన కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎగోళపు శంకర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అరపేల్లి కుమార్, కౌన్సిలర్లు కాయిత సమ్మయ్య, నాయకులు తగరపు శంకర్ లాల్, నక్క శంకర్, వేల్పుల గట్టయ్య, కొట్టి రమేష్, గుబ్బూరి వంశీ, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లుక్ ఈస్ట్ పై రియల్ ఫోకస్...

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: గ్రేటర్ హైదరాబాద్ నగరం నలువైపులా విస్తరిస్తుంది. గడచిన రెండు దశాబ్దాలుగా వెస్ట్ జోన్‌లో భారీ అభివృద్ధి చూసిన రియల్ ఎస్టేట్ ఇప్పుడు ఈస్ట్‌జోన్ వైపు చూస్తోంది. 'లుక్ ఈస్ట్' పేరుతో ప్రభుత్వం చూపిన చొరవతో రియల్ సంస్థలు అటువైపు ఫోకస్ చేశాయి. ఇప్పటికే పెరిగిన రోడ్ కనెక్టివిటీకి తోడు ఎయిర్ పోర్టు మెట్రో అలైన్‌మెంట్ ఇటు తిరగడంతో ఈస్ట్ జోన్ దశ తిరగబోతోంది. స్థిరాస్తి పెట్టుబడులకు గ్రేటర్ ఈస్ట్ జోన్ మంచి సెంటర్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో ఓ ఇల్లు కొనుగోలు చెయ్యాలనేది సగటు సామాన్యుడికల. అద్దె ఇంట్లో ఉండలేక.. ఆ అవస్థలు పడలేక అప్పు చేసైనా, బ్యాంకు లోన్ తీసుకునైనా ఓన్ హౌస్ కొనాలనుకుంటున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇల్లు లేదా ఇంటి స్థలం కొనుగోలు చేయడం లక్షల రూపాయలతో కూడిన వ్యవహారం. దీంతో హైదరాబాద్ చుట్టుపక్కల ఎక్కడ తక్కువ ధరకు భూమి దొరుకుతుంది.? ఎక్కడ పెట్టుబడి పెడితే ఆ సొమ్ముకు మంచి రిటర్న్ వస్తాయి అని ఆలోచిస్తున్నారు జనం. అంతే కాకుండా భవిష్యత్తుకు మంచి భరోసా ఉంటుందా.? లేదా.? అనే కోణంలో ప్లాన్ చేస్తున్నారు. మాదాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మణికొండ, నార్సింగి, కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, ఔటర్ రింగ్ రోడ్డు వరకు వెస్ట్ జోన్‌లో రియల్ ఎస్టేట్ డెవలప్ అయ్యింది. అనేక నివాస వాణిజ్య సముదాయాలు, ఐటీ సంస్థలు వచ్చాయి. ఆయా ప్రాంతాల్లో ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న భూముల ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయి. అక్కడ కొనే పరిస్థితి లేదు. సేల్‌కు అందుబాటులో ప్లాట్లు లేవు. ఇప్పుడు ఫోకస్ అంతా ఈస్ట్‌కు మళ్లింది. రానున్న భారీ ప్రాజెక్టులు, అందుబాటులో విశాల స్థలం, మంచి మౌలిక వసతులు కలిగిన ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి గుడ్ ఆప్షన్‌గా ఈస్ట్ సిటి మారిందని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ తూర్పు భాగంలో ఐటీ కంపెనీలు, పరిశ్రమలు తీసుకువచ్చేలా ప్రభుత్వం 'లుక్ ఈస్ట్' పాలసీ తీసుకువచ్చింది. వరంగల్ హైవే వైపు ఇండస్ట్రియల్ కారిడార్ వంటి అంశాలు పరిశీలనలో ఉన్నాయి. ఉప్పల్, ఎల్బీనగర్, నాగోల్, హయత్ నగర్, పోచారం వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి చాలావరకు చాన్స్ ఉంది. ఉప్పల్ భగాయత్‌లో హెచ్ఎండిఏ డెవలప్ చేసిన ప్రాంతంలో జరుగుతున్న రియల్ డెవలప్మెంట్ ఈస్ట్ జోన్‌లో స్థిరాస్తికి ఉన్న డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతాల్లో వాణిజ్యపరమైన ఆస్తులను కొనుగోలు చేసేవారి సంఖ్య కూడా పెరుగుతోంది. వెస్ట్ జోన్‌తో పోల్చినప్పుడు తక్కువ ధరకు ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసేకుందుకు అవకాశం ఉందని అంటున్నారు. ఇక ఈస్ట్ జోన్‌లో ఇప్పటికే నాగోల్, ఎల్బి నగర్ వరకు మెట్రో రైల్ అందుబాటులో ఉంది. ఉప్పల్ సమీపంలో భగాయత్ లే అవుట్, మెట్రో డిపో వద్ద వాణిజ్య సముదాయాలకు ఇంకా చాలా అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా ఎస్ఆర్డిపిలో భాగంగా అనేక జంక్షన్లు ట్రాఫిక్ ఫ్రీ అయ్యాయి. మెట్రో విస్తరణ ఇప్పుడు ఈస్ట్‌కు బూస్ట్ ఇవ్వబోతుంది. దీంతో లుక్ ఈస్ట్.. లుక్స్ గ్రేట్‌గా మారబోతుంది.

# హస్తం కైవసం అవుతున్న స్థానిక సంస్థలు



మహబూబ్ నగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావంతో స్థానిక సంస్థల్లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు చైర్మన్లు, అధ్యక్షులుగా ఉన్న పురపాలికలు, మండల పరిషత్‌ల్లో అవిశ్వాస రాజకీయాలు జోరందుకున్నాయి. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరినవారు, ప్రస్తుతం కాంగ్రెస్‌కు మద్దతు తెలిపేవారు పెరుగుతుండడంతో స్థానిక సంస్థలు ఒక్కొక్కటిగా హస్తం పార్టీ కైవసం అవుతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలోని స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల్లో అవిశ్వాసాల రచ్చ కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గి మున్సిపాలిటీలో అవిశ్వాస పరీక్షలో నెగ్గి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ. ఎన్నికల ముందు పార్టీలో చేరిన కౌన్సిలర్లతో బలం పెంచుకున్న కాంగ్రెస్ అనంతరం చైర్ పర్సన్ పై అవిశ్వాసానికి తెరలేపింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరిగిన మున్సిపల్ అవిశ్వాసంలో ఓడడంతో బీఆర్ఎస్ పార్టీకి తొలి షాక్ తగిలింది. కోస్గి మున్సిపాలిటీలో మొత్తం 16 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఒకరు మరణించారు, మరొకరిపై అనర్హత వేటు కొనసాగుతోంది. దీంతో ప్రస్తుతం 14 మంది కౌన్సిలర్లు పాలకవర్గంలో కొనసాగుతున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరో ఏడు స్థానాల్లో గెలవగా.. ఇద్దరు ఇండిపెండెంట్లుగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫిషియో సభ్యుల మద్దతుతో నాలుగేళ్ల క్రితం చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. 15వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మేకల శిరిషను మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ అన్నపూర్ణ, మరో ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ కౌన్సిలర్ల సంఖ్యా బలం సంపాదించింది. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సైతం ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో మున్సిపల్ చైర్మన్ మేకల శిరిషపై అవిశ్వాసానికి కౌన్సిలర్లు సిద్ధపడ్డారు. ఈ నెల 4వ తేదిన జిల్లా కలెక్టర్‌కు 11మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం నోటిసులు అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి 10 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఒకరు స్వతంత్ర కౌన్సిలర్ హాజరయ్యారు. మొత్తం సభ్యుల్లో 11మంది కోరంగా నిర్ణయించిన అధికారులు అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహించారు. సమావేశానికి హాజరైన 11మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్ధతు తెలుపుతూ చేతులు ఎత్తారు. దీంతో చైర్ పర్సన్ మేకల శిరిషపై అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాసంపై ఓటింగ్ జరుగుతున్న క్రమంలో ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ మేకల శిరిష సమావేశానికి హాజరుకావడంతో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. అవిశ్వాసంపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశానని.. ఇప్పుడు ఓటింగ్ ఎలా నిర్వహిస్తారని ప్రిసైడింగ్ అధికారిగా ఉన్న ఆర్డీవో రామచందర్‌తో వాగ్వాదానికి దిగింది. దీంతో సమావేశంలో కొంత అనిశ్చితి నెలకొంది. న్యాయస్థానం నుంచి తమకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదని ప్రిసైడింగ్ అధికారి వెల్లడించారు. నిబంధనల మేరకు అవిశ్వాసంపై సమావేశం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. దీంతో పోలీసుల జోక్యంతో మున్సిపల్ చైర్ పర్సన్ మేకల శిరిషను బయటకు పంపించారు అధికారులు. ఇక అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే నూతన మున్సిపల్ చైర్ పర్సన్‌ను ఎన్నుకుంటామని వెల్లడించారు. తదుపరి మున్సిపల్ చైర్ పర్సన్ రేసులో 13వ వార్డు కౌన్సిలర్ బెజ్జు సంగీత పేరు కాంగ్రెస్ పార్టీ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం

# మళ్లీ రేషన్ కార్డుల దరఖాస్తులు



హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? పథకాల అమలుపై దృష్టి పెట్టింది. ప్రధానంగా ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలపైనే ఫోకస్ పెడుతోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు ఆరోగ్య శ్రీ బీమా పెంపు నిర్ణయాలను పట్టాలెక్కించింది. ప్రజాపాలన కార్యక్రమం పేరుతో పలు పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించింది. ఇప్పటికే డేటా ఎంట్రీ కూడా పూర్తి చేసింది. త్వరలోనే అర్హుల జాబితాను కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. ఇదిలా ఉంటే? రేషన్ కార్డుల జారీపై కూడా దృష్టిపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. త్వరలోనే కొత్త కార్డులను మంజూరు చేయాలని భావిస్తోంది. ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రధానంగా ఐదు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించింది తెలంగాణ ప్రభుత్వం. అయితే ఇందుకోసం సిద్ధం చేసిన దరఖాస్తు ఫారమ్ లో ప్రత్యేకంగా రేషన్ కార్డు కోసం ఆప్షన్ ఇవ్వలేదు. అయితే ఈ విషయంపై కాస్త గందరగోళం ఏర్పడినప్పటికీ? సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు కీలక ప్రకటన చేశారు. తెల్ల కాగితంపై రాసి రేషన్ కార్డు కోసం దరఖాస్తు పెట్టుకోవచ్చని చెప్పారు. ఫలితంగా చాలా మంది కొత్త రేషన్ కార్డు కోసం తెల్ల కాగితంపై రాసి దరఖాస్తు పెట్టుకున్నారు. ఇక దరఖాస్తు చేసుకొనివాళ్లు చాలా మంది ఉన్నారు. అయితే రేషన్ కార్డుల మంజూరు విషయంలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది సర్కార్. కొత్త కార్డుల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా? ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించే ఆలోచనలో ఉంది. వచ్చే ఫిబ్రవరి మాసంలో మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించే దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రతి స్కీమ్ తో పాటు ఇతర అంశాల్లోనూ రేషన్ కార్డు అత్యంత కీలకంగా మారింది. గత ప్రభుత్వంలో సుమారు ఆరేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ లేదు. ఉన్న కార్డుల్లో పేర్ల నమోదుకు కూడా అవకాశం ఇవ్వలేదు. దరఖాస్తు చేసుకున్నవారికి ఎదురుచూపులే మిగిలాయి. రేషన్ తో పాటు ఆరోగ్య శ్రీ సేవలకు ఈ కార్డు తప్పనిసరి. కొత్తగా రేషన్ కార్డులు జారీ కాకపోవడంతో అర్హులైన వారికి ఆయా సేవలు అందడంలేదన్న విమర్శలు లేకపోలేదు. అయితే ఎన్నికల హామీల్లో భాగంగా? తాము అధికారంలోకి వస్తే కొత్తగా రేషన్ కార్డులను మంజూరు చేస్తామని ప్రకటించింది. అందుకు తగ్గటే ఏర్పాట్లను సిద్ధం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. మరోవైపు ఈనెల 31వ తేదీతో ఈకేవైసీ గడువు ముగియనుంది. ఫలితంగా రేషన్ లబ్ధిదారుల విషయంలో మరింత క్లారిటీ రానుంది. మరోవైపు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను కూడా ప్రభుత్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేసి అర్హులైన వారికి వాటికి అందజేయాలని కాంగ్రెస్ సర్కార్ భావిస్తోంది. అయితే ప్రజాపాలనలో దరఖాస్తు చేసున్నవారు మళ్లీ చేసుకోవాలా?? లేక మిగిలిపోయినవారు మాత్రమే అప్లయ్ చేసుకోవాలా అనేది తెలియాల్సి ఉంటుంది. మన రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 2.8 కోట్ల మందికిపైగా లబ్ధి పొందుతున్నారు. ఇటీవలే ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో కోటికి పైగా అభయహస్తానికి సంబంధించినవి ఉండగా? 20 లక్షల దరఖాస్తులు పలు సమస్యలపై వచ్చినట్లు అధికారవర్గాలు చెప్పాయి. ఇందులోనూ అత్యధికంగా రేషన్ కార్డుల కోసం వచ్చాయని పేర్కొన్నారు.

### అభివృద్ధికి నిధుల కోసమే కలిశా: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎంని కలిశానని చెప్పారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ గూడ, కొత్వాల్ గూడ, ఘాస్మియ గూడ గ్రామలలో రైతులకు పట్టా పాసు పుస్తకాల సమస్యలు ఉన్నాయని.. వాటితోపాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. దీంట్లో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని.. సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించి అతి త్వరలో సమస్యల పరిష్కారం చేద్దామని అన్నారని తెలిపారు. పార్టీ మారే ఉద్దేశం తనకు లేదని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

# తాజా మాజీలపై విచారణ

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: టీఎస్ పీఎస్సీ పేపర్స్ లీకేజీతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు ఉద్యోగులను అరెస్ట్ చేయగా.. ఇప్పుడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు రాజీనామా చేసిన గత బోర్డుపైనా విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. కమిషన్ కు సంబంధించి పదవులకు చైర్మన్, నలుగురు సభ్యులు రాజీనామా చేయగా.. వారి రాజీనామాలను ఆమోదించే సమయంలో గవర్నర్ తమిళిసై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీకి సంబంధించి సిట్ దర్యాప్తును నిష్పక్షపాతంగా కొనసాగించాలని.. బాధ్యులెవరైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే టీఎస్ పీఎస్సీ సభ్యులపై విచారణ అంశం మరోసారి తెరపైకి వచ్చినట్లు సమాచారం. అలాగే, గతంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో విచారణ ఎదుర్కొని ఇంకా రాజీనామా చేయని అరుణకుమారిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. 2010లో అప్పటి రంగారెడ్డిజిల్లా జేసీగా పని చేసిన జగన్మోహన్ పై అనిశా ఆదాయానికి మించిన ఆస్తుల కేసును నమోదు చేసింది. ఆయన భార్య అరుణకుమారి అప్పట్లే స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ గా పని చేస్తుండగా.. ఆమెపై కూడా కేసు నమోదైంది. అయితే, వీరిపై చట్టపరమైన చర్యలకు బదులు భారీ జరిమానా సరిపోతుందని.. ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 2013లో ఉత్తర్వులు ఇచ్చింది. కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుని ఆ వివరాలు అనిశాకు పంపాల్సి ఉంది. కాగా, వీరిపై తీసుకున్న చర్యలకు సంబంధించి ఎలాంటి వివరాలు తమకు అందలేదని.. ఆ నివేదిక తమకు పంపాలని అనిశా 2020లో తెలంగాణ సీఎస్ కు లేఖ రాసింది. అప్పటి నుంచి ఈ అంశం పెండింగ్ లో ఉండగా.. తాజాగా ఈ కేసుకు సంబంధించి సర్కారు దృష్టి సారించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త చైర్మన్, సభ్యుల నియామకానికి గవర్నర్ తమిళిసై గురువారం ఆమోదం తెలిపారు. కొత్త చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని నియమించారు. అయనతో పాటు కమిషన్ సభ్యులుగా మరో ఐదుగురి నియామకానికి ఆమోద ముద్ర వేశారు. ఐఏఎస్ అనిత రాజేంద్ర, పాల్వాయి రజినికుమారి, అమీర్ ఉల్లాఖాన్, యాదయ్య, వై.రామ్మోహన్ రావులను సభ్యులుగా నియమించారు. తంలో టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక టీఎస్ పీఎస్సీ సభ్యులు రాజీనామా చేశారు. దీంతో కమిషన్ ప్రక్షాళన చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. యూపీఎస్సీ తరహాలోనే పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమైంది. కాగా, కమిషన్ నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా చైర్మన్ పదవి కోసం 50 మంది సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించింది. ప్రభుత్వ ప్రతిపాదించిన వారి నియామకానికి గవర్నర్ ఆమోదం తెలపగా.. కమిషన్ కొత్త టీం సిద్ధమైంది. ఈ క్రమంలో ఉద్యోగాలకు త్వరలోనే నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

వ్యక్తం చేశారు. చట్టాలపై ఉన్న గౌరవంతోనే ఆయన్ను కలిసి సమయం కావాలని నేరుగా కోరామని, కానీ ఆయన దీనికి అంగీకరించకపోవడం వల్ల ఇప్పుడు కోర్టును ఆశ్రయించక తప్పదన్నారు. కోర్టులు, ప్రజా కోర్టుల్లోనే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన సభాపతి వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. ఏపీలో స్పీకర్ రూల్ బుక్‌ను కూడా విభజించారని ఆయన మండిపడ్డారు. మరో రెండు, మూడు నెలల్లో సభాపతి కాలం ముగిసిపోబోతోందని, చివరి రోజుల్లో అయినా ఆయన చరిత్రలో నిలిచే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఇప్పుడు వైసీపీలో చాలా మంది ఎమ్మెల్యేలు తమకన్నా ఎక్కువ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. 16 నెలల ముందు తాము ఏం చెప్పామో ఇప్పుడు అందరూ అదే చెబుతున్నారన్నారు. వారిపైనా చర్యలు తీసుకుంటారా అని వారు ప్రశ్నించారు.అంతకు ముందు సభాపతిని కలవడంపై రెబల్ ఎమ్మెల్యేలు న్యాయ నిపుణులు సలహా తీసుకున్నారు. అనర్హత పిటిషన్‌పై సమయం కావాలని కోరినా స్పీకర్ అంగీకరించకపోవడంతో నేరుగా కలిసి సమయం కోరాలని నిర్ణయించారు. అనర్హతకు సంబంధించి న్యాయ నిపుణులతో చర్చించేందుకు.. పేపర్స్, వీడియో క్లిప్పింగుల వాస్తవ నిర్ధారణకు సమయం కావాలని రెబల్ ఎమ్మెల్యేలు ఆనం రాంనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, కోటంరెడ్డి తెలిపారు. తనకు ఆరోగ్యం బాగాలేదని వైద్యులు ఇచ్చిన నివేదికను ఇచ్చినా స్పీకర్ పరిగణనలోకి తీసుకోలేదని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వాపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగే సీక్రెట్ ఓటింగ్‌లో విప్ ఉల్లంఘించారని ఎలా నిర్ధారిస్తారన్నారు. వైసీపీలో రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు, చేయని ఎమ్మెల్యేలు కూడా జగన్‌ను విమర్శిస్తున్నారని.. వారిపై లేని చర్యలు తమపై ఎందుకని ఆయన మండిపడ్డారు. కరోనాతో చికిత్స తీసుకుంటున్నానని తెలిపినా, నేరుగా హాజరు కావాల్సిందేనని సభాపతి ఆదేశించారని మరో ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మండిపడ్డారు. స్పీకర్ ఫార్మెట్‌లో గంటా శ్రీనివాసరావు రాజీనామా ఇచ్చి మూడున్నారేళ్లు అయినా పట్టించుకోని స్పీకర్.. తమకు మాత్రం నోటీసులు ఇచ్చి రెండు వారాల్లోనే సమాధానం ఇవ్వాలనడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



- వందల రోగాలకు ఇక్కడి మూలికలతో వైద్యం
- అడవి కింద 173 మిలియన్ టన్నుల సున్నపురాయి
- రాడార్ కేంద్రంతో ఈ సంపదంతా మట్టిపాలే
- ప్రకృతి సంపద కాపాడుకునేందుకు స్థానికుల పోరు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29:** కేంద్ర ప్రభుత్వం వికారాబాద్ సమీపంలోని దామగుండంలో నిర్మించతలపెట్టిన వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రం పర్యావరణాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తుందని స్థానికులు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా దేశంలోనే అత్యంత అరుదైన ఔషధ మొక్కలు అంతర్థానమయ్యే ప్రమాదం ఉన్నదని చెప్తున్నారు. తమ ప్రకృతి సంపదను కాపాడుకొనేందుకు ఇప్పటికే పోరుబాట పట్టిన స్థానిక ప్రజలు, దామగుండం అటవీ పరిరక్షణ సమితి అధ్వర్యంలో వికారాబాద్‌లో ఆదివారం చర్చావేదికను ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలోనే తమ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. రాడార్ కేంద్రం కోసం 2,900 ఎకరాల అటవీ భూమిలో 12 లక్షలకుపైగా వృక్షాలను నరికివేయబోతున్నారు. ఆ చెట్లను, అ డవిని ఆవరించుకొని ఉన్న వెలకట్టలేని ఔషధ మొక్కలను కూడా ధ్వంసం చేయబోతున్నారని పర్యావరణవేత్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 'వికారాబాద్ కా హవా.. లాకో మరీజోంకా దవా' అన్న సామెత ఈ అడవులు వం దశాతం అద్దంపడుతాయని ఇక్కడ ఔషధ మొ క్కలపై పరిశోధన చేసిన నిపుణుల బృందం కూ డా చెప్తున్నది.వికారాబాద్ అడవులు, ఇక్కడ దొరికే ఔషధ మొక్కలపై అనేక పరిశోధనలు జరిగాయి. ఇక్కడి ఔషధ మొక్కలపై జరిగిన ఓ పరిశోధన 'బులెటిన్ అఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫార్మకాలజీ అండ్ లైఫ్ సైన్స్ 2017'లో ప్రచురితమైంది. 'రంగారెడ్డి జిల్లా వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి అటవీ ప్రాంతంలో లభించే ఔషధ మొక్కలు-జీవవైవిధ్యం' పేరుతో ఈ నివేదకను ప్రచురించారు.వికారాబాద్‌లోని ఎస్ఏపీ కాలేజీలో వృక్షశాస్త్ర విభాగం, మహారాష్ట్రలోని వాశీం జిల్లాలో ఉన్న పుష్పదేవ్ పాటిల్ అర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వృక్షశాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగాలకు చెందిన ఎన్ రామకృష్ణ, కేఎం రంజల్కర్, సీహెచ్ సైదు లు బృందం వికారాబాద్ అడవుల్లో పరిశోధన చేసింది. 2017 అగస్టు 19వ తేదీన వారి పరిశోధన పత్రం ప్రచురితమైంది.

**ఒకేచోట అనేక ఔషధాలు:** అద్భుతమైన ఔషధ మొ క్కలకు వికారాబాద్ అడవు లు నిలయమని ఈ పరిశోధకులు నివేదికలో పేర్కొన్నా రు. 'దేశంలోని అనేక పర్వతప్రాంతాల్లో ఔషధ మొక్కలు లభిస్తాయి. కానీ, ఎక్కువ సంఖ్యలో అనేక జాతుల మొక్కలు ఒకే దగ్గర లభించడం అరుదు. 149 రకాల ఔషధ మొక్కల జాతులను ఇక్కడ గుర్తిం చాం. ఇవి 57 ఔషధ మొక్కల కుటుంబాలకు చెందినవి. తరతరాలుగా స్థానికులు వీటిని ఉపయోగిస్తున్నారు. అద్భుతమైన ఔషధ విలువలు వీటి సొంతం. జంతువులకు సంబంధించిన ఔ షధాలు కూడా వికారాబాద్ అడవుల నుంచి ల భిస్తాయి. 1946లోనే నిజాం రాజు ఇక్కడ టీబీ చికిత్సకు ప్రత్యేక కేంద్రాన్ని నిర్మించారు' అని వారు తమ పరిశోధనా పత్రంలో పేర్కొన్నారు. వారు గుర్తించిన ఔషధ మొక్కల సమగ్ర వివరాలను నివేదికలో పొందుపరిచారు. పాము, తేలుకాటు నుంచి రక్షించే మొక్కలతోపాటు దీర్ఘకాల చర్మవ్యాధులు, జీర్ణకోశ సంబంధ వ్యాధులకు, రక్తప్రసరణను మెరుగుపరిచే ఔషధ మొక్కల గురించి వివరించారు. ఈ ప్రాంతంలో లభించే భూగర్భవనరుల గురించి కూడా నివేదికలో తె లిపారు. ముఖ్యంగా మేలురకం సున్నపురాయి నిల్వలు కూడా ఉన్నాయని చెప్పారు. 173 మిలియన్ టన్నుల సున్నపురాయి నిక్షేపాలు ఉన్నట్టుగా అంచనా వేశారు.

**నష్టం అంచనాలే లేవు:** వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే సమయంలో ఇక్కడి అడవి, స్థానిక పరిస్థితులు, లాభనష్టాలపై కనీస అంచనా వేయలేదని నిపుణులు చెప్తున్నారు. 'పర్యావరణ ప్రభావ అంచ నా', 'విపత్తు ప్రమాద అంచనా', 'జీవజాతుల పై రాడార్ తరంగాల ప్రభావ అంచనా', 'ఆర్థిక పరిస్థితుల అంచనా', 'వరదల ప్రభావ అంచ నా' వంటివి చేయాల్సి ఉన్నది. ఆ అంచనాలను ప్రజల ఆమోదం కోసం గ్రామసభల్లో పెట్టాల్సి ఉంటుంది. ఔషధ మొక్కల పేటెంట్, వాటి వల్ల జరిగే మేలుపై అంచనాలు రూపొందిం చాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవేవీ చేయలేదు. రేడియేషన్ వల్ల కలిగే లాభనష్టాల అంచనాలను కూడా ప్రజల ముందు పెట్టలేదు. వీటన్నింటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# టిక్కెట్లు దక్కిని వారి పరిస్థితి సేమ్ సీన్

**ఒంగోలు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29:** వైసీపీ తరఫున వచ్చే ఎన్నికలకు సంబంధించి దాదాపు టికెట్లు దక్కించుకున్న నాయకులకు కునుకు పట్టడం లేదు. కొన్నాళ్ల కిందట వరకు.. తమకు టికెట్ దక్కుతుందా? లేదా? అని నాయకులకు నిద్ర పట్టేది కాదు. కానీ, ఇప్పుడు టికెట్ దక్కిన తర్వాత కూడా.. వారికి నిద్ర కరువవుతోంది. దీనికి కారణం.. కేడర్. వచ్చే ఎన్నికల్లో ఎంత ఉద్ధండుడైన నాయకుడైనా గెలుపు గుర్రం ఎక్కాలంటే.. కేడర్ సహకారం అవసరం. కానీ, ఆ కేడరే ఇప్పుడు వారికి సెగ పెడుతోంది. ఒకవైపు.. ప్రతిపక్షాల రగడతోనే ఇబ్బందులు పడుతున్న నాయకులకు సొంత కేడర్ కూడా సహకరించని పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం.. ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగులకు సీటు దక్కక పోవడం.. వారి చేతిలోనే కేడర్ ఉండడం.. వారంతా టికెట్లు ఆశించి భంగ పడడం... దీంతో కేడర్‌ను కనుసైగలతోనే శాసించి కొత్తవారికి సహకరించకుండా దూరం పెడుతున్న పరిణామాలు.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో నూ కనిపిస్తున్నాయి. ఉదాహరణకు కొండపి లో మంత్రి ఆదిమూలపు సురేష్‌కు టికెట్ కన్ఫర్మ్ చేశారు. కానీ, ఇక్కడి కేడర్ అంతా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కనుసన్నల్లో పనిచేస్తోంది. కానీ, బాలినేని విషయంలో వైసీపీ వ్యవహారం వివాదంగా నడుస్తోంది. దీంతో కేడర్.. ఆదిమూలపు మాటను పట్టించుకో వడం లేదు. ఆయనకు టికెట్ ఇచ్చి.. పదిహేను రోజులు అయినా.. కేడర్ ఆయన సమావేశాలకు రావడం లేదు. దీంతో తాను నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఎర్రగొండపాలెం నుంచి ప్రత్యేక బస్సులు పెట్టి.. కేడర్‌ను తరలించుకునే పరిస్థితిలో మంత్రి ఉన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే కమ్ మాజీ మంత్రి మేకతోటి సుచరిత ను తాడికొండకు బదిలీ చేశారు. ఈమె పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇక్కడి కేడర్.. మొత్తం ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ కు, ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీదేవి కి అనుకూలంగా రెండు వర్గాలుగా చీలిపోయింది. దీంతో సుచరితను ఎవరూ పట్టించు కోవడం లేదు. పోనీ.. ప్రత్తిపాడు నుంచి తెచ్చుకుందామన్నా.. అక్కడి నుంచి కూడా ఎవరూ రావడం లేదు. దీంతో నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేయాలన్నా.. డ్వాక్రా సంఘాల మహిళలే దిక్కు అవుతున్నారు.అయితే.. మీడియా ఎఫెక్ట్‌తో వీరిని కూడా పిలవడం లేదు. ఇక, అరకు ఎంపీగా ఉన్న గొట్టేటి మాధవిని అరకు అసెంబ్లీకి పంపించారు. ఇక్కడ కూడా ఆమెకు ఇదే పరిస్థితి ఏర్పడింది. ఈమె కార్యక్రమాలకు ఎవరూ రాకపోగా.. ఆయా కార్యక్రమాల్లో వ్యతిరేక నినాదాలు చేస్తూ.. బ్యానర్లు కడుతూ.. కేడర్.. సెగ పుట్టిస్తోంది. సహకరించండి మహప్రభో అన్నా.. పట్టించుకునేవారు లేకుండా పోయారు. విజయవాడ వెస్ట్ లో.. షేక్ ఆసిఫ్‌కు టికెట్ ఇచ్చారు. కానీ, ఈయనది కార్పొరేటర్ స్థాయి. దీంతో ఆయనకు కీలక నేతలు దూరంగా ఉంటున్నారు. పైగా.. ఉదయం కార్యక్రమాలకు టిఫెన్ కూడా పెట్టడం లేదని.. ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడి ఎమ్మెల్యే కమ్ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావును సెంట్రల్ నియోజకవర్గానికి పంపించారు. అయితే.. చిత్రం ఏంటంటే.. వెల్లంపల్లికి కూడా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. సెంట్రల్ నియోజకవర్గంకేడర్ అంతా.. ప్రస్తుత ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతిలోనే ఉంది. కానీ, ఆయనకు టికెట్ దక్కలేదు. దీంతో ఆయన తన కేడర్‌ను కట్టడి చేశారు. ఫలితంగా మల్లాది వర్గం.. వెల్లంపల్లికి దూరం పాటిస్తోంది. దీనిని ఊహించిన వెల్లంపల్లి.. నేరుగా ఎమ్మెల్యే ఇంటి తలుపే తడుతున్నారు. ఆయనను ప్రసన్నం చేసుకుని.. కేడర్‌ను దరిచేర్చుకునేందుకు నానా ప్రయాస పడుతున్నారు. ఇలా..అనేకనియోజకవర్గాల్లో పరిస్తితి నాయకులకు కంటిపై కునుకు పట్టనివ్వడం లేదు. ఈ నేపథ్యంలో నేరుగా సీఎం జగన్ జోక్యం చేసుకోవాలన్నది వారి విన్నపం. కనీసం అప్పుడైనా కేడర్ లైన్‌లో పడుతుందని ఆశిస్తున్నారు.

# జనసేన అభ్యర్థులను అత్యంత మెజారిటీతో గెలిపించుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం**

నెల్లూరు యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: రానున్న ఎన్నికలలో జనసేన అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం పేర్కొంది. నెల్లూరు నగరంలోని స్థానిక రాయల్ పార్క్ హోటల్ లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభిమాన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయాల నేపథ్యంలో రాష్ట్రానికి నూతన పరిపాలన అందించే దిశగా జనసేన తెలుగుదేశం పార్టీ సంయుక్త అధ్వర్యంలో వైకాపాను ఎదుర్కొనేందుకు రంగం సిద్దం అయినట్లు తెలుస్తోందన్నారు. ఈ క్రమంలో జనసేన అభ్యర్థులుగా ఏ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నప్పటికీ జనసేన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత జన సైనికులపై, వీర మహిళలపై ఉందన్నారు. జనసేన ని గమనం నేటి రాజకీయాలలో ఒక ప్రభంజనం అవుతుందని, ఆ ప్రభంజనానికి జనసేన నికి అండగా జనసైనికులు నిలవాల్సిన గురు తార బాధ్యత నెలకొందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమైన 5 తీర్మానాలు నిర్ణయించారు. వాటిలో రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ ఏకధాటిగా పవన్ కళ్యాణ్ మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. జనసేన బలపరిచిన అభ్యర్థుల విజయం కొరకు ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు 2014లో పనిచేసిన ప్రతి కుటుంబాన్ని స్వయంగా కలిసి జనసేన బలపరిచిన అభ్యర్థులను విజయం సాధించేందుకు సహకారాందించాలని కోరాల్సి ఉందన్నారు. జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో ప్రతి ఇంటికి జనసేన అని అమలుపరిచిన మేనిఫెస్టోను తీసుకెళ్లాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల అధ్యక్షులకు, పవన్ కళ్యాణ్ కి మధ్యలో వారధిగా ఒక నాయకుని ఎన్నుకోవడం అవసరమన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ముఖ్య ప్రతినిధులు ప్రవేశపెట్టిన తీర్మాలను అంగీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు టోనీ బాబు సేవలను ప్రశంసి స్తూ, ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరం నుండిఅలీ, విజయవాడనుండి బి.చెంచు,రామకృష్ణ, ఒంగోలు నుండి సురేష్, వినుకొండ నుండి శివ, సూళ్లూరుపేట నుండి శేఖర్, నెల్లూరు నుండి లక్ష్మి ,ప్రవీణ్, కర్నూలు నుండి కొండ విజయ్ తదితరులతోపాటు లాయర్ మురళి, టీచర్ శ్రీనివాసులు, నెల్లూరు రూరల్ నుండి శ్రీపతి రాము, రాము, భాను, భీమారావు, సుబ్బు, సర్వేపల్లి నుండి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ యాదవ్ కు పెద్ద పోస్ట్...



**నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29:** రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న అధికార వైసీపీ అందుకు అనేక ప్రయత్నాలను చేస్తోంది. ఇప్పటికే అనేక చోట్ల అభ్యర్థులను మారుస్తుండగా, మరికొన్ని చోట్ల అభ్యర్థులకు స్థాన చలనం కలిగిస్తున్నారు. తాజాగా మరో ఆసక్తికరమైన నిర్ణయం దిశగా వైసీపీ అడుగులు వేస్తోంది. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్‌ను వచ్చే ఎన్నికల్లో నరసారావుపేట్ల పార్లమెంట్ స్థానం నుంచి బరిలోకి దించేందుకు వైసీపీ సిద్ధమవుతోంది.ఇక్కడ సిటింగ్ ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలు కొద్దిరోజులు కిందటే వైసీపీకి, ఎంపీ స్థానానికి రాజీనామా చేశారు. ముందు నుంచీ ఈ స్థానంపై వైసీపీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఈ పార్లమెంట్ స్థానాన్ని తప్పక గెలవాలని భావిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి బలమైన అభ్యర్థిని బరిలోకి దించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సిటింగ్ ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలను గుంటూరు ఎంపీ స్థానానికి బదిలీ చేయాలని వైసీపీ అధిష్టానం నిర్ణయించింది. ఇందుకు ఎంపీ అంగీకరించకపోవడంతో కొద్దిరోజులపాటు ఈ స్థానంపై తర్జనభర్జన కొనసాగింది. అనూహ్యంగా శ్రీకృష్ణదేవరాయలు పార్టీకి రాజీనామా చేయడంతో ఈ స్థానానికి అభ్యర్థిని ఖరారు చేయడంపై వైసీపీ దృష్టి సారించింది.ముందుగా నాగార్జున యాదవ్‌కు ఈ స్థానాన్ని కేటాయించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి భావించినట్టు ప్రచారం జరిగింది. కానీ, ఈ పార్లమెంట్ స్థానం పరిధిలో ఎక్కువ మంది బీసీ ఓటర్లు ఉండడంతో.. అదే సామాజికవర్గానికి చెందిన ప్రముఖ వ్యక్తిని బరిలోకి దించడం ద్వారా అసెంబ్లీ స్థానాలపై పట్టు సాధించవచ్చని సీఎం భావించారు. ఇందుకు అనిల్ కుమార్ యాదవ్ సరైన వ్యక్తిగా భావించిన వైసీపీ అధిష్టానం ఈ మేరకు నిర్ణయాన్ని మాజీ మంత్రి చెవిలో వేసింది. అధిష్టానం నిర్ణయమే తన నిర్ణయమని చెబుతూ ఉండే అనీల్ కుమార్ యాదవ్ పార్లమెంట్‌కు వెళ్లేందుకు సిద్ధమైనట్టు చెబుతున్నారు. ఈ మేరకు అనుచరులతో సమాలోచనలను కూడా మంత్రి చేశారని చెబుతున్నారు. నరసారావు పేట పార్లమెంట్ స్థానం పధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులంతా ఇక్కడి నుంచి బలమైన అభ్యర్థిని పార్లమెంట్‌కు పోటీ చేయించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ పేరును ప్రతిపాదించగా, ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా సానుకూలంగా స్పందించడంతో వైసీపీ ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తోంది. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో.. మూడు స్థానాలు నుంచి రెడ్డి, రెండు స్థానాలు నుంచి కమ్మ, మరో రెండు స్థానాలు నుంచి కాపు సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు బరిలోకి దిగుతున్నారు. అంటే, ఏడు అసెంబ్లీ స్థానాలు నుంచి ఓసీ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు బరిలోకి దిగుతుండడంతో.. పార్లమెంట్ స్థానం నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని బరిలోకి దించడం సామాజిక సమతుల్యాన్ని పాటించినట్టు అవుతుందని పార్టీ అధిష్టానం భావిస్తోంది. లావు శ్రీ కృష్ణదేవరాయలు వంటి బలమైన వ్యక్తి పార్టీ నుంచి వెళ్లిపోయిన నేపథ్యంలో అంతే బలమైన అభ్యర్థిని బరిలోకి దించాలని వైసీపీ లెక్కలు వేసింది. బీసీ సామాజికవర్గంలో బలమైన నేతగా పేరుగాంచిన అనిల్ కుమార్ యాదవ్ అయితే ఆయా అసెంబ్లీ స్థానాలపై కూడా ప్రభావం ఉ ంటుందని వైసీపీ లెక్కలు వేసి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం మేరకు నడుచుకుంటానని గతంలో అనేకమార్లు ప్రకటించిన అనిల్ కుమార్ యాదవ్.. తాజా నిర్ణయం పట్ల కూడా సానుకూలంగానే స్పందించినట్టు చెబుతున్నారు. నెల్లూరు సిటీ నుంచి పోటీ చేసే ఉద్దేశంలో ఆయన అందుకు అనుగుణంగానే పని చేసుకుంటున్నారు. తాజాగా అధిష్టానం ఎంపీగా వెళ్లమని ఆదేశిస్తుండడంతో ఆ దిశగా పయనించేందుకు సిద్ధపడుతున్నారు. పార్టీకి ఎక్కడకు వెళ్లమంటే అక్కడికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు అనిల్ కుమార్ సన్నిహితులు వద్ద చెబుతున్నారు. మంచి వాగ్ధాటి కలిగిన నాయకుడిగా వైసీపీలో అనిల్ కుమార్‌కు పేరుంది. నరసారావుపేటకు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసినా.. అక్కడి ప్రజలు అక్కున చేర్చుకుంటారన్న నమ్మకాన్ని అనిల్ కుమార్ వ్యక్తం చేస్తున్నారుప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, జగన్ అన్న తనను విజయ తీరాల వైపు చేరుస్తారన్న నమ్మకాన్ని అనిల్ వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే, నెల్లూరు సిటీ సీటును మాత్రం తాను సూచించే వ్యక్తికి ఇవ్వాలని పట్టుబట్టే అవకాశముందన్న ప్రచారమూ జరుగుతోంది. అయితే, ఇప్పటి వరకు అనిల్ కుమార్ యాదవ్ నోటి నుంచి అటువంటి మాటలు రాలేదు గానీ సన్నిహితులు మాత్రం ఈ మేరకు చెబుతున్నారు. చూడాలి మరి వైసీపీ అధిష్టానం ఎంపీగా అనిల్ కుమార్ పేరును ఖరారు చేసి.. నెల్లూరు సిటీకి మరో అభ్యర్థిని బరిలోకి దించుతుందా..? చివరి నిమిషంలో ఏమైనా మార్పులు చేస్తుందా.

## 48 కోట్లతో విద్యాలయాలు ప్రారంభం

**బేతంచర్ల యదార్థవాది ప్రతినిధి, జనవరి 29:** విద్యార్థులకు ఉన్నతమైన విద్య కోసం రూ. 48 కోట్ల రూపాయల తో శనివారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డ్ తో కలిసి ప్రారంభించారు.36 కోట్ల రూపాయల తో మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల,4 కోట్ల రూపాయల తో ఎంఎస్ఎంఈ ట్రైనింగ్ సెంటర్,8 కోట్లతో ఐటీఐ కళాశాల భవనాలు గోరుమాను కొండ ప్రాంతం వద్ద ప్రారంభించి జాతికి అంకితం చేశారు.ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో విద్యకు అధిక ప్రాధాన్యనీ ఇచ్చామని అందులో భాగంగా మండల కేంద్రమైన గోరుమాను కొండ దగ్గర ప్రాంతాన్ని విద్యా హబ్ గా తీర్చిదిద్దామని అందులో భాగంగానే ఇక్కడ బిసి రెసిడెన్షియల్ స్కూల్, ఐటీఐ కళాశాల, ఎంఎస్ఎంఈ సెంటర్ ను ప్రారంభించామని,ఈ భవనాలను అతి తక్కువ కాలంలోనే వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి తీసుకురావడం అదృష్టంగా భావిస్తున్నామని,అలాగే ప్రతి గ్రామానికి రోడ్లు వేశామని,ప్రతి ఇంటికి నీరివ్వాలని సదుద్దేశంతో 351 కోట్ల రూపాయలతో గోరుకల్లు రిజర్వాయర్ నుండి స్వచ్ఛమైన తాగునీరు ఈ నెల 29 వ తేదీన ప్రారంభిస్తున్నామని,650 కోట్లతో నేషనల్ హైవే ని నిర్మిస్తూ అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంజేపి సెక్రటరీ కృష్ణ మోహన్,తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి,మద్దిలేటి స్వామి చైర్మన్ రామ చంద్రుడు, సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, వైస్ ఖాజా, నాగరాజు, నారాయణ, అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు




మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తరువాత చిత్ర పరిశ్రమ అంతా చిరంజీవిని అభినందన వెల్లువలతో ముంచెత్తారు. చిరంజీవి ఈ అవార్డుకు అన్ని విధాలా అర్హుడు అని కొనియాడారు. ఇదిలా ఉండగా చిరంజీవి తన తదుపరి సినిమా 'విశ్వంభర' ఒక ఫాంటసీ నేపథ్యంలో చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికి మల్లిడి వశిష్ట దర్శకుడు, ఈ సినిమా షూటింగ్ కూడా ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి ముందుగానే చాలా ప్రీ ప్రొడక్షన్ పనులు జరిగాయి. ఎందుకంటే ఈ సినిమాకి కంప్యూటర్ గ్రాఫిక్స్ చాలా అవసరం అవుతాయి. కొన్ని రోజుల క్రితం ఈ సినిమా రివీల్ చేస్తూ టీజర్ ఒకటి విడుదల చేశారు, అది వైరల్ అయింది కూడా. అయితే ఇప్పుడు చిరంజీవి షూటింగ్ ఎప్పుడు మొదలు పెడుతున్నారు అనే విషయం మీద ఒక అప్డేట్ వచ్చింది. ఫిబ్రవరి 1 నుండి చిరంజీవి ఈ సినిమా షూటింగ్ మొదలెడుతున్నట్టుగా తెలిసింది. నిన్న చిరంజీవిని అభినందించడానికి వచ్చిన వాళ్ళతో పిచ్చా పాటీ మాట్లాడుతూ తాను ఫిబ్రవరి 1 నుండి 'విశ్వంభర' సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నట్టుగా చెప్పారు. సుమారు రెండు వారాలు ఈ సినిమా షూటింగ్ లో చిరంజీవి పాల్గొంటారని తెలిసింది. అ తరువాత చిరంజీవి ఒక చిన్న బ్రేక్ తీసుకోవడానికి అమెరికా పయనం అవుతున్నట్టుగా కూడా తెలిసింది. తరువాత మళ్ళీ ఈ సినిమా షూటింగ్ లో నిరవధికంగా పాల్గొంటారని తెలుస్తోంది. ఈ సినిమా యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుండగా, ఎంఎం కీరవాణి సంగీతాన్ని సమకూరుస్తున్నారు.




ప్రస్తుతం చాలావరకు హీరోలు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్‌పై ఫోకస్ పెడుతున్నారు. పైగా ఈ ప్రాజెక్ట్స్ తెరకెక్కించే క్రమంలో బడ్జెట్ విషయంలో కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ అవ్వడం లేదు. అలాంటి హీరోల్లో సూర్య కూడా ఒకరు. ప్రస్తుతం సూర్య 'కంగువ' అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. ఇప్పటివరకు 'కంగువ' నుంచి విడుదలయిన ప్రతీ గ్లింప్స్, పోస్టర్స్.. సినిమాపై ఆసక్తిని మరింతగా పెంచేశాయి. ఇందులో సూర్య.. మునుపెన్నడూ కనిపించని అవతారంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇక ఈ సినిమాలో విలన్ ఎవరో తాజాగా రివీల్ చేశారు మేకర్స్. శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కంగువ'లో టైటిల్ రోల్ ప్లే చేస్తున్నాడు సూర్య. ఇక తనను ఢీ కొట్టే విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ నటిస్తున్నట్టు మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. జనవరి 27న బాబీ డియోల్ పుట్టినరోజు కావడంతో 'కంగువ'లో విలన్ తానే అని చెప్తూ ఒక స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో బాబీ.. ఉధిరన్ అనే పాత్రలో నటిస్తున్నట్టు తెలుస్తోంది. హీరో సూర్య కూడా బాబీ డియోల్‌కు బర్త్ డే విషెస్ చెప్తూ.. ఈ పోస్టర్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. 'హ్యాపీ బర్త్ డే బాబీ డియోల్ బ్రదర్. మీ ఫ్రెండ్‌షిప్‌కు థాంక్యూ. కంగువలో గొప్ప ఉధిరన్‌లాగా కనిపించడం కోసం మీ ట్రాన్స్ఫర్మేషన్ అదిరిపోయింది. ప్రేక్షకులందరూ ఆయన కోసం ఎదురుచూడండి' అనే క్యాప్షన్‌తో లుక్‌ను ట్వీట్ చేశాడు సూర్య.

# శోభిత స్టన్నింగ్ లుక్..



సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలకు చెందిన హీరోయిన్లు చాలా తక్కువ మందే ఉన్నారు. అందులో ఎక్కువ శాతం అమ్మాయిలు వేరే ఇండస్ట్రీల్లోనే అవకాశాలను అందుకుంటున్నారు. వారిలో తెనాలి పిల్ల శోభిత ధూళిపాళ్ల ఒకరు. పేరుకు తెలుగు భామే అయినా.. ఇక్కడ కంటే వేరే ఇండస్ట్రీల్లోనే అఫర్లను సొంతం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వెబ్ సిరీస్‌లతో మెప్పిస్తోంది. ఓ వైపు సినిమాల్లో ఫుల్ బిజీగా ఉంటూనే.. మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన లేటెస్ట్ అప్డేట్లను అభిమానులతో పంచుకుంటోంది. ఓ రేంజ్‌లో సందడి చేస్తూ మజాను పంచుతోంది. పర్సనల్ విషయాలతో పాటు కెరీర్ కు సంబంధించిన విషయాలను వెల్లడిస్తోంది. తాజాగా ఈ హాట్ బ్యూటీ ఇన్ స్టాలో కిర్రాక్ ఫొటోలను షేర్ చేసింది. బీచ్ షోర్ లో పొట్టి జీన్స్ నిక్కర్, ఇన్నర్ తో దిగిన ఫొటోషూట్ ను పోస్ట్ చేసింది శోభిత. గ్లామర్ షోకు నో బ్రేక్ అని అర్థమచ్చేలా క్యాప్షన్ ఇచ్చింది. స్టన్నింగ్ పోజులతో క్లీవేజ్ షో చేస్తూ అట్రాక్ట్ చేస్తోంది. అదిరిపోయే లుక్స్ తో అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. మత్తెక్కించే కళ్లతో కైపుగా చూస్తూ.. కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తోంది. శోభిత అందాలకు ఫిదా అయిన నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. మోడల్ గా ఫుల్ పాపులర్ అయిన శోభిత.. రామన్ రాఘవ్ 2.0 అనే హిందీ చిత్రం ద్వారా నటిగా ఎంట్రీ ఇచ్చింది. అ తర్వాత చెఫ్, కళాకంది వంటి బాలీవుడ్ చిత్రాలను చేసింది. ఈ క్రమంలోనే అడివి శేష్ హీరోగా నటించిన గూఢచారి మూవీతో శోభిత.. టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. ఇందులో అందం, అభినయంతో ఆకట్టుకుని తన రేంజ్ ను పెంచుకుంది. గూఢచారి హిట్ అయినా తెలుగు చిత్ర పరిశ్రమలో శోభితకు పెద్దగా అవకాశాలు మాత్రం రాలేదు. కానీ, అ తర్వాత మలయాళం, హిందీ, తమిళంలో ఎన్నో సినిమాల్లో నటించి సత్తా చాటింది. మళ్లీ మేజర్ తో తళుక్కున మెరిసింది. తమిళంలో పొన్నియన్ సెల్వన్ మూవీ మంచి పేరు సంపాదించుకుంది. ఇటీవలే హాలీవుడ్ లో మంకీ మ్యాన్ సినిమాలో నటించింది. త్వరలోనే ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఇక, అక్కినేని నాగ చైతన్యతో శోభిత ధూళిపాళ్ల డేటింగ్‌లో ఉందని చాలా కాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే.

# దళపతి స్పీడ్ మెచ్చుకోవాల్సిందే..!



టాలీవుడ్ లో ఏ స్టార్ హీరోని తీసుకున్నా సినిమా మొదలు పెట్టారంటే కనీసం రెండేళ్లు తీసుకోనిదే రిలీజ్ చేయలేరు. అది పరిస్థితుల ప్రభావం కావొచ్చు.. సినిమా షూటింగ్ లేట్ కావొచ్చు.. కారణం ఏదైనా సినిమా ముహూర్తానికి రిలీజ్ డేట్ కి రెండేళ్లు తక్కువ గ్యాప్ లేకుండా చూసుకుంటారు. సినిమా బడ్జెట్ పెరిగేందుకు కారణమైన వాటిల్లో ఇది కూడా ఒకటి. అయితే మన వాళ్లు తీసేది పాన్ ఇండియా సినిమాలు కాబట్టి అ మాత్రం బడ్జెట్.. అ మాత్రం వెయిటింగ్ తప్పదని అనుకుంటారు. ఇక్కడ విషయం ఏంటంటే బడ్జెట్ ఎక్కువ పెట్టినా తక్కువ రోజుల్లో సినిమా పూర్తి చేస్తే కొంతలో కొంత సేవ్ చేసే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ని తప్పకుండా మెచ్చుకోవాలి. ఎందుకంటే ఆయన సినిమాలు స్పీడ్ స్పీడ్ గా చేసేస్తాడు. వాటి కలెక్షన్స్ కూడా 200 కోట్లకు దాటేలా చేసుకుంటాడు. కోలీవుడ్ లో హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న దళపతి విజయ్ లాస్ట్ ఇయర్ లియో సినిమాతో వచ్చి హిట్ కొట్టాడు. ఇక అ వెంటనే వెంకట్ ప్రభు డైరెక్షన్ లో గోట్ అనౌన్స్ చేశాడు. సినిమా లాస్ట్ ఇయర్ ఎండింగ్ లో మొదలవగా సగానికి పైగా షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుంది. ఇక లేటెస్ట్ గా ఈ సినిమాను జూన్ లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారట. సినిమా సినిమాకు ఏమాత్రం గ్యాప్ లేకుండా.. సినిమా పూర్తి చేసేందుకు కూడా 8 నుంచి 10 నెలలు మాత్రమే పట్టేలా చూస్తున్నాడు విజయ్. సినిమా మొదలు పెడితే పూర్తి చేసేంతవరకు కృషి చేస్తుంటాడు. అయితే ఈ విషయంలో మన స్టార్స్ కూడా బెస్టే అని చెప్పొచ్చు. సినిమాకు ఎంత ఇవ్వాలో దానికి ఇంకా ఎక్కువే ఇచ్చేస్తుంటారు. సినిమా కోసం కష్టపడటంలో అందరు సమానమే కానీ సినిమాను త్వరగా పూర్తి చేయాలనే ఆలోచన కూడా ఉంటే బెటర్ అని చెప్పొచ్చు. ఎవరెలా ఉన్నా దళపతి విజయ్ మాత్రం సినిమా మొదలు పెట్టామా అరు ఏడు నెలల్లో పూర్తి చేశామా రిలీజ్ చేశామా హిట్ కొట్టామా.. మళ్లీ వెంటనే సినిమా మొదలు పెట్టామా అన్న తీరులో సినిమాలు చేస్తున్నాడు. దళపతి విజయ్ లో ఉన్న ఈ ఒక్క స్పెషల్ క్వాలిటీ సినీ లవర్స్ ని ఆయన్ను ప్రత్యేకంగా అభిమానించేలా చేస్తుంది.

# సౌందర్య బయోపిక్‌లో రష్మిక?



బయోపిక్‌లలో నటించే అవకాశం వస్తే కాదని అంటారా? రష్మిక మందన్న కూడా తన ఆసక్తిని వ్యక్తం చేసింది. బయోపిక్‌లలో నటించడానికి మీకు ఆసక్తి ఉందా? అని రష్మికను గతంలో ఒక ఇంటర్వ్యూయర్ ప్రశ్నించగా నేను శ్రీదేవి లేదా సౌందర్య బయోపిక్‌లలో నటించాలనుకుంటున్నాను అని అంది. దాదాపు మూడేళ్ల క్రితం ఇంటర్వ్యూలో రష్మిక ఇలాంటి ఆసక్తిని కనబరిచింది. దేశవ్యాప్తంగా చిత్ర పరిశ్రమల్లో బయోపిక్‌ల హవా నడుస్తున్న వేళ ఈ మాట అంది. క్రికెటర్ ఎంఎస్ ధోని, మేరికోమ్ నుంచి అలనాటి నటి గణిత శాస్త్రవేత్త శకుంతలా దేవి వరకు ఎందరో గొప్ప వ్యక్తుల జీవిత కథలు తెరపైకి వచ్చాయి. ఇటీవల ఇలాంటి ప్రాజెక్ట్‌లు చాలానే మేకింగ్‌లో ఉన్నాయి. కానీ అప్పట్లోనే శ్రీదేవి లేదా సౌందర్యగా నటిస్తానని రష్మిక కోరుకుంది. అయితే శ్రీదేవి చనిపోయినప్పటి నుంచి చాలా మంది నటీమణులు శ్రీదేవి బయోపిక్ ఎప్పుడయినా తీస్తే అందులో నటించాలని ఆసక్తిని వ్యక్తం చేశారు. కానీ సౌందర్య బయోపిక్ గురించి అంతగా ఎవరూ ప్రస్థావించలేదు. కానీ రష్మిక ఇప్పటికీ సౌందర్య బయోపిక్ తెరకెక్కిస్తే అందులో నటించాలనుందని తెలిపారు. తనను చిన్నప్పుడు సౌందర్యలా ఉంటావని కుటుంబ సభ్యులు పొగిడేసేవారని కూడా రష్మిక తాజా ఇంటర్వ్యూలో మరోసారి గుర్తు చేసుకుంది. దాదాపు మూడేళ్ల తర్వాత కూడా రష్మిక సౌందర్యను మర్చిపోలేదంటే తన జీవితకథలో నటించాలని ఎంత బలంగా కోరుకుంటుందో అర్థం చేసుకోవాలి. 2018లో 'ఛలో' చిత్రంతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన రష్మిక మందన పెద్ద స్టార్ అవుతుందని నాడు ఎవరూ ఊహించలేదు. అయితే తెలుగులో పలు విజయవంతమైన సినిమాలు చేసిన తర్వాత బాలీవుడ్‌కి వెళ్లింది. కానీ అక్కడ వరుస ఫ్లాపులతో పెద్ద స్టార్ అయ్యే పెద్ద అవకాశాన్ని కోల్పోయిందని చాలా మంది భావించారు. కానీ యానిమల్ తో తిరిగి గ్రేట్ కంబ్యాక్ చూపించింది. ఇప్పుడు మళ్లీ అన్ని పరిశ్రమల్లో అగ్రస్థానానికి చేరుకున్నట్లు కనిపిస్తోంది. పుష్ప- యానిమల్ చిత్రాలతో రష్మిక నటన గురించి మాట్లాడుకోవడం మరింత ఎక్కువైంది. తదుపరి పుష్ప 2, ధనుష్- శేఖర్ కమ్ముల తదుపరి చిత్రం, బేబీ ప్రొడ్యూసర్ గర్ల్‌ఫ్రెండ్ .. ద్విభాషా చిత్రం రెయిన్‌బో వంటి అనేక భారీ తెలుగు చిత్రాల్లో నటిస్తోంది. ఈ లైనప్ చూస్తుంటే రష్మిక కచ్చితంగా నంబర్ వన్ స్టార్ గా తన స్థానాన్ని పదిలం చేసుకుంటుందనే అనిపిస్తోంది.

# బిఆర్ఎస్ పార్టీ విజయోత్సవ సభ.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: మేడ్చల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా శామీర్ పేట మండలం, అలియాబాద్ ఎక్స్ రోడ్ గల సీఎంఆర్ కాన్వెంషన్ లో జరిగిన విజయోస్తావ సభ (కృతజ్ఞత సభ) కార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి తో పాటు, మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ గడిచిన ఎన్నికలలో కెసిఆర్, కేటీఆర్ కు మల్లారెడ్డి మీద ఉన్న అభిమానాన్ని మేడ్చల్ నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ విజయంతో నిరూపించాలని, ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల కాకుండా తన సొంత నిధుల నుంచి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అధికారం ఉన్న, లేకపోయినా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామీణ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం పట్టబట్టి తప్పు చేశామని గ్రహించారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శక్తి, సత్తా చూపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా గాని ఒక గల్లీ లీడర్ గా మాట్లాడుతున్నరని ఆయన నిజ స్వరూపం ప్రజలకు కనిపిస్తుందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిని అనేక రకాల దుర్భాషలా డారని అన్నారు. విదేశాలకు వెళ్లి కెసిఆర్ ను బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని 100 అడుగుల లోతున పాతర వేస్తానని మాట్లాడిన ఆయన ఎంతటి ప్రముఖుడు ఆయన మాటల ద్వారా తెలుస్తుందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ భద్ర రెడ్డి, మున్సిపాలిటీ చైర్పర్సన్ దీపికా నర్సింహా రెడ్డి, లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ శైలజ విజేయందర్ రెడ్డి, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నంద రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండలం సర్పంచ్లు, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక



# ఆరు గ్యారెంటీ లను అమలు చేయడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

## రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





నాగర్ కర్నూల్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: ఆరు గ్యారెంటీ లను అమలు చేయడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందనీ మంత్రి జూపల్లి కృష్ణారావు పెద్ద కొత్తపల్లి, దేదినేనిపల్లి,పెద్దకార్పముల గ్రామలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు . సోమవారం పెద్ద కొత్తపల్లి మండల కేంద్రంలో నేడు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు వివిధ అభివృద్ధి పనులను ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ అధ్యక్షతన ప్రారంభించారు.పబ్లిక్ హెల్త్ సబ్ సెంటర్.మీ సేవ కేంద్రం.వెటర్నరీ హాస్పిటల్.బస్ షెల్టర్.వెజిటేబుల్ మార్కెట్ .ఎంపీడిఓ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌బివృద్ధాశ్రమం. దేదినేనిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు.పెద్దకార్పముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల అవరణలో వాటర్ పిల్టర్ మిషన్ ప్రారంభించారు.అదే విధంగా సావిత్రి బాయ్ పూలే విగ్రహ అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాన్ని అవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అరు గ్యారెంటీల అమలకు కట్టుబడి ఉందని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు.బీఈ కార్యక్రమంలో పెద్ద కొత్తపల్లి మండల ఎంపిపి, జెడ్పీటీసీ,సింగిల్ విండో చైర్మన్,అయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,మండల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కెటిఆర్, బండిల మధ్య మాటల యుద్ధం

## పరస్పర విమర్శలతో వేడెక్కుతున్న రాజకీయం





హైహైదరాబాద్, : కేటీఆర్, బండి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది.మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్లు.. బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రతికౌంటర్లతో కరీంనగర్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్‌గా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒకరిపై ఒకరు నిప్పులు చెరుగుతున్నాయి. తాజాగా మరోసారి కేటీఆర్‌పై బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పనిలో పనిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా వ్యాఖ్యలు చేశారు. నేను మఠం పెట్టుకుంటే.. మీ అయ్య బార్ పెట్టుకుంటాడా.. నువ్వు మసీదు పెట్టుకుని నమాజ్ చేసుకుంటూ ఉండు' అంటూ కేటీఆర్‌పై సెటైర్ విసిరారు. యాదాద్రిని వ్యాపార కేంద్రం చేశారని మండిపడ్డారు. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నాస్తికుడని.. కేటీఆర్ కూడా నాస్తికుడే అని అన్నారు. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ద మేధావిలాగా ఫోజ్ కొడతారని బండి సంజయ్ దుయ్యబట్టారు. బండి సంజయ్ ఇంకా మాట్లాడుతూ... జీపీలకు బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. సర్పంచ్‌లు అప్పుల పాలయ్యారని... సర్పంచ్‌ల ఆందోళనకు మద్దతు ఇస్తామన్నారు. సర్పంచ్‌లతో పనులు చేయించి.. బిల్లులు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం పేరు చెప్పి.. ఈ ప్రభుత్వం తప్పించుకోవద్దని హితవుపలికారు. సర్పంచ్‌ల సమస్యలపై అడిగే హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. బీఆర్ఎస్ కొత్త డ్రామా మొదలు పెట్టిందన్నారు. తెలంగాణలో పది ఎంపీ సీట్లు గెలుస్తామని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# గంగాధరలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో చింతకుంట క్రికెట్ జట్టుకు పెరుక మల్లారెడ్డి ట్రోఫీని అందించిన సంజయ్





చొప్పదండి యదార్థవాది ప్రతినిధి, జనవరి 29:క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు క్రీ.శే పెరుక మల్లారెడ్డి అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అయన జా&ఝపకార్థం క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన క్రీ.శే పెరుక మల్లారెడ్డి జా&ఝపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన చింతకుంట టీంకు రూ.30 వేల నగదుతోపాటు ట్రోఫిని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి బండి సంజయ్ సోమవారం అందజేశారు. వీరితోపాటు రన్నరప్ గా నిలిచిన గంగాధర జట్టుకు రూ.20 వేలతోపాటు బహుమతి అందజేశారు. వీరితోపాటు చిన్నారులతో కూడిన క్రికెట్ టీంలకు సైతం బండి సంజయ్ బహుమతి అందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడాతూ ఈ టోర్నీలో భాగంగా 64 టీంలు పాల్గొని 20 రోజులపాటు క్రికెట్ పోటీలు నిర్వహించడం మామూలు విషయం కాదు. ఇది నిజంగా అభినందనీయమని గెలిచిన టీంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు పెరుక మల్లారెడ్డి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుడు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు.

సొంత డబ్బును ఖర్చు పెట్టి బీజేపీని బలోపేతం చేసిన నాయకుడు పెరుక మల్లారెడ్డి చనిపోవడానికి ముందు రోజు కూడా అయనతో మాట్లాడిన పార్టీ గురించే చర్చించారని అయన జా&ఝపకార్థం కుమారుడు పెరుక శ్రావణ్ కుమార్ క్రికెట్ పోటీలు నిర్వహించడంతోపాటు అయన అశయాలను ముందుకు తీసుకెళు తున్నందుకు అనందంగా ఉందని వారికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు..

### జైలులో నాగరాజును పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

ఖమ్మంయదార్థవాది ప్రతినిధి, జనవరి 29: జిల్లా కారాగారంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సోమవారం పరామర్శించారు. భూ అక్రమ క్రమబద్ధీకరణ ఆరోపణలు ఎదుర్కొంటూ నాగరాజు రిమాండ్ లో ఉన్న విషయం తెలిసిందే. మధుసూదన్ వెంట మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ నాగభూషణం, బీఆర్ఎస్ పార్టీ రూరల్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు వున్నారు.

# పాలమూరు పాయె

మహబూబ్ నగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: రాష్ట్రంలో అవిశ్వాసాల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు తర్వాత క్షేత్రస్థాయిలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల్లో అవిశ్వాసాలతో అట్టుడుకుతున్నాయి. ప్రతిరోజూ ఏదోఒక చోట అవిశ్వాస తీర్మాణాలపై ఓటింగ్ జరుగుతోంది. గత పాలకుల నేతృత్వంలో కొనసాగుతున్న స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల్లోని చైర్మన్లు, వైస్ చైర్మన్లను గద్దె దింపి కాంగ్రెస్ పార్టీ పాగా వేస్తోంది. తాజాగా మూడు మున్సిపాల్టీలో అవిశ్వాస పరీక్ష జరిగింది. రెండు మున్సిపాల్టీలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. సూర్యాపేటలో బీఆర్ఎస్ పట్టు నిలుపుకుంది.ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో బీఆర్ఎస్ కు మరో భారీ షాక్ తగిలింది. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణం నెగ్గింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కోల్పోయింది. బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లను, బీజేపీ, ఎంఐఎం కౌన్సిలర్లను కలుపుకుని, కాంగ్రెస్ అవిశ్వాస ప్రక్రియలో విజయం సాధించింది. మొత్తం 49 మంది కౌన్సిలర్లలో మెజారిటీ స్థానాలను దక్కించుకుని గత నాలుగేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని ఏలుతోంది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పురపాలికలో పరిణామాలు వేగంగా మారాయి.గత కొంతకాలంగా చైర్మన్, వైస్ చైర్మన్ ల తీరుపై అసంతృప్తిగా ఉన్న కౌన్సిలర్లు, కాంగ్రెస్, మిగిలిన పార్టీలతో కలసి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీంతో జనవరి 27న కలెక్టర్ అధ్యక్షతన మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేకంగా సమావేశమై అవిశ్వాసంపై చర్చించింది. సమావేశానికి ముందే 33మంది హాజరును కోరంగా అధికారులు నిర్ణయించారు. అయితే రహస్య ప్రదేశంలోని క్యాంపు నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన రెబల్స్ కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రత్యేక బస్సులో వచ్చి నేరుగా సమావేశానికి హాజరయ్యారు. ఇక, అవిశ్వాస సమావేశానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన 23మంది రెబల్స్, కాంగ్రెస్ కు చెందిన 5, ఎంఐఎం 4, బీజేపీ ముగ్గురు కౌన్సిలర్లు హాజరయ్యారు. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అటెండ్ అయ్యారు.మొదట చైర్మన్, తరువాత వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మాణాలపై చర్చించి, ఓటింగ్ నిర్వహించారు. సమావేశానికి హాజరైన 35 మంది కౌన్సిలర్లు తీర్మాణానికి మద్దుతుగా నిలిచారు. అవిశ్వాస సమావేశానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. హాజరైన కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు తెలపడంతో గడిచిన నాలుగేల్లుగా చైర్మన్ గా కొనసాగుతున్న కేసీ నర్సింలు, వైస్ చైర్మన్ గణేశ్ తమ పదవులు కోల్పోయారు. ఇక త్వరలోనే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహణకు ప్రకటన జారీ చేయనున్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బీఆర్ఎస్ రెబల్ కౌన్సిలర్లు సంతోషం వ్యక్తం చేశారు. తదుపరి చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అనంద్ గౌడ్ పేరు బలంగా వినిపిస్తోంది. ఇక అవిశ్వాసానికి మద్దతు తెలిపిన బీజేపీకి వైస్ చైర్మన్ పదవీ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ జోలికి వస్తే ఖబర్దార్..!

**కేటీఆర్ వ్యాఖ్యలు అప్రజాస్వామికం**

**ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కేసీఆర్ కుటుంబ సభ్యులు**

**మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్**



మెదక్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 29: కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు అధికారమిచ్చారని, ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని అంటే అంతు చూస్తామని మాజీ ఎమ్మెల్సీ తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడు రాములు నాయక్ హెచ్చరించారు. సోమవారం అయన మెదక్ వచ్చిన సందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతూ అరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా బి అర్ ఎస్ నేతలు మాట్లాడడం దుర్మార్గమన్నారు. గత పదేళ్లుగా అప్రజాస్వామిక పాలనను నడిపించిన ఆ కుటుంబం తిరిగి అలాంటి కుట్రలకే సిద్ధపడుతుందని అయన మండిపడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉన్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల కల్లా కేసిఅర్ కుటుంబం తప్ప మరోకరు అ పార్టీలో మిగలరని అయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మెదక్ బ్లాక్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు మహమ్మద్ హఫీస్ కాంగ్రెస్ నేత సురెందర్ గౌడ్ ఉన్నారు.

### మధుర శ్రీకృష్ణజన్మభూమి సమస్య అహాబాద్ హైకోర్టు ఉత్వర్వులపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ, : ఉత్తరప్రదేశ్‌లోని మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి -షాహీ ఈద్గా మసీదు వివాదానికి సంబంధించి షాహీ ఈద్గా మసీదుకు కమిషన్‌ను నియమిస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టేను పొడిగించింది. తదుపరి విచారణ వరకు ఈ స్టేకొనసాగుతుందని సుప్రీంకోర్టుఉత్తర్వుల్లోపేర్కొంది. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి-షాహీ ఈద్గా మసీదు వివాదానికి సంబంధించిన అంశంపై విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. ఈ కేసులోని వాది ప్రతివాదుల అభ్యర్థనలను వ్రాతపూర్వక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి జన్మభూమి వివాదానికి సంబంధించి అలహాబాద్? హైకోర్టు నియమించిన కమిషన్? విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లహాబాద్ హైకోర్టు మసీదు ప్రాంగణంలో సర్వేను పర్యవేక్షించేందుకు అడ్వకేట్ కమిషనర్‌ను నియమించేందుకు అంగీకరించింది. ఈ ఆలయం ఒకప్పుడు హిందూ దేవాలయంగా ఉండేదని సూచించే గుర్తులు ఉన్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి అయ్యాక మారిన జగన్

మొదటిపేజీ తరువాయి...

కడపలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో అమె పాల్గొన్నారు. తనకు ఎప్పుడూ పదవీ కాంక్ష లేదని, ఎన్ని అవరోధాలు కల్పించినా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాటం సాగిస్తానని స్పష్టం చేశారు. 'వైఎస్అర్ ముఖ్యమంత్రిగా తన మార్క్ రాజకీయం, సంక్షేమ పాలన అందించారు. అదిప్పుడు జగనన్న పాలనలో ఎక్కడ ఉంది. వైకాపాని అధికారంలోకి తీసుకొచ్చేందుకు 3,200 కి.మీ పాదయాత్ర చేశా. అలాంటిది ఇప్పుడు నాపైన మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. రోజుకొకరితో నాపై వ్యక్తిగతంగా దూషణలు చేయిస్తున్నారు. ప్రణబ్ ముఖర్జీతో నా భర్త అనిల్ కలిసి రాజకీయం చేశారని మాట్లాడుతున్నారు. జగన్‌ను జైల్లో పెట్టి నేను ముఖ్యమంత్రి కావాలని బ్రదర్ అనిల్ కోరినట్లు విష ప్రచారం చేస్తున్నారు. అదంతా అబద్ధం' 'సోనియా గాంధీ దగ్గరికి అనిల్.. భారతి రెడ్డితో కలిసే వెళ్లేవారు. వైకాపా నేతలకు దమ్ముంటే ప్రణబ్ ముఖర్జీ కుమారుడిని అడిగి తెలుసుకోండి. జగన్ పత్రికలో నా పైన వ్యక్తిగతంగా వార్తలు రాయిస్తున్నారు. ఆ పత్రికలో జగన్‌కు ఎంత భాగస్వామ్యం ఉందో నాకూ అంతే ఉంది. ఆ విషయం మరిచి ఆ పత్రిక ఇష్టానుసారం వార్తలు రాస్తోంది. వైకాపా నాయకులు ఏం రాసినా, ఏం చేసినా భయపడే ప్రసక్తే లేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. రోజుకో బాంబు పేలుస్తూ వైసీపీకి సమస్యగా మారిన ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల మరో బాణం వదిలారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడిన జగన్ మీడియా అయిన సాక్షిలో తనకూ భాగం ఉందంటూ ప్రకటించారు. తనపై రోజుకో జోకర్‌ను తీసుకొచ్చి విమర్శలు చేయిస్తున్నారని మండిపడ్డారు. తనపై ఎన్ని నిందలు వేసినా తాను మాత్రం వైఎస్ షర్మిలా రెడ్డినే అన్నారు. తెలంగాణలో తనతో కలిసి పని చేసిన వాళ్లకు సాక్షి సంస్థ ఫోన్లు చేస్తుందని... తనపై వ్యతిరేకంగా మాట్లాడాలని అడుగుతున్నారన్నారు షర్మిల. అదే సాక్షి సంస్థలో తనకూ భాగం ఉందన్నారు. వైఎస్సారే తనకు సగం భాగం ఇచ్చారని చెప్పారు. సగం భాగం ఉన్నా నాపై నా సంస్థ బురద చల్లుతుందని అవేదన చెందారు. తాను ప్రజల సమస్యల మాట్లాడుతున్నానని.. హామీల వైఫల్యాల మీద మాట్లాడుతున్నానని చెప్పారు. విలువలు ,విశ్వసనీయత లేకుండా దిగజారుతున్నారని అన్నారు. తండ్రి వైఎస్ రక్తమే తనలో ఉందన్నారు షర్మిల. పులి కడుపున పులే పుడతుందని చెప్పుచొక్కారు. ఏపీ తన పుట్టినిల్లు అన్న షర్మిల... అందుకే ఇక్కడ రాజకీయాలు చేయడానికి వచ్చానంటూ చెప్పుకొచ్చారు. ఏం పీక్కుంటారో పీక్కోండని... ఎన్ని నిందలు వేస్తారో వేసుకోండని సవాల్ చేశారు. ఎడుగూరి సందింటి రాజశేఖర్ రెడ్డి ఈ కడప బిడ్డ. పులివెందుల పులి అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన షర్మిల తర్వాత వైసీపీ టా÷-గ్గ÷ట్‌గా డోసు పెంచారు. తెల్లని పంచే కట్టు మొహం నిండా చిరునవ్వుతో నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. వైఎస్సార్ వథకాలతో ముఖ్యమంత్రి అంటే ఇలా వని చేయాలని నిరూపించారన్నారు. వైఎస్సార్ పథకాలు పొందని గడపే లేదని అభిప్రాయపడ్డారు షర్మిల. పార్టీలకు అతీతంగా అందరూ అయన పథకాలు పొందారన్నారు. అలాంటి మార్క్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైఎస్ అర్ ఉండేవారని అన్నారు వైఎస్ షర్మిలా రెడ్డి. అయన పథకాలే ఒక మార్క్ అని చెప్పుకచ్చారు షర్మిల. రైతులకు రుణమాఫీ వైఎస్సార్ మార్క్ 50 లక్షల మంది బిడ్డలకు ఫీజు రీయింబర్స్మెంట్ వైఎస్సార్ మార్క్ 46 లక్షల పేదలకు పక్కా ఇళ్లు కట్టడం వైఎస్సార్ మార్క్ అంటూ పథకాలు పేర్లను వివరించారు. మాట తప్పడం మడమ తిప్పడం వైఎస్సార్ కి చేతకాదని అన్నారు షర్మిల. తనకు మేలు చేస్తే..జీవితాంతం గుర్తు పెట్టుకోవడం వైఎస్సార్ మార్క్ అన్నారు. తన అనుకున్న వాళ్లకు ప్రాణం సైతం ఇవ్వడం వైఎస్సార్ మార్క్. నమ్మిన వాళ్ళను మనసులో ఎప్పటికీ ఉంచుకోవడం వైఎస్సార్ మార్క్. ప్రజలకు అందుబాటులో ఉండటం వైఎస్సార్ మార్క్. పథకాలు అందుతున్నాయో లేదో చూడటం వైఎస్సార్ మార్క్ అంటూ వివరించారు. వైఎస్ బతికే ఉంటే కడప స్టీల్ వచ్చేదన్నారు. అదే పూర్తై ఉంటే కచ్చితంగా 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి అన్నారు. లక్ష మందికి పరోక్షంగా ఉపాధి దొరికేది అని అభిప్రాయపడ్డారు. నేటి పాలకుల కారణంగా కడప స్టీల్ ఒక కల గానే మిగిలిపోయిందని విమర్శించారు షర్మిల. కాంగ్రెస్ పార్టీ కడప స్టీల్ ప్రాజెక్ట్ ను విభజన హామీల్లో పెట్టిందని గుర్తు చేశారు. చంద్రబాబు 18 వేల కోట్లతో మళ్ళీ శంకుస్థాపన చేశారని... 5 ఏళ్లలో నిర్లక్ష్యం చేశారన్నారు. ఆ టైంలో జగన్ దీక్షలు కూడా చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి అయ్యాక రెండు సార్లు శంకుస్థాపన చేశారని వివరించారు. కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్ గా మార్చారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ హయాంలో కడప నుంచి బెంగళూర్ వరకు రైల్వే లైన్ అనుమతి తెచ్చారని వివరించారు. జగన్ హయాంలో ఆ రైల్వే లైన్ అవసరం లేదని లేఖ రాశారని ఆరోపించారు. ఒక చిన్న లైన్ చాలని సర్దుకున్నారని విమర్శించారు. మట్టి బిందెను తీసుకొని బంగారు బిందె ఇచ్చినట్లు ఉందని ఎద్దేవా చేశారు. మోడీతో దోస్తీ చేసే మీరు ఎందుకు ఈ ప్రాజెక్టులను తేలేక పోయారని ప్రశ్నించారు



షర్మిల. అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకు పోతే ఇంత వరకు మరమ్మత్తులు లేవన్నారు. రోడ్డున పడ్డ కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపించారు. వైఎస్సార్ తన జీవితంలో బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించారని... అలాంటి వ్యక్తి ఆశయాలను జగన్ నిలబెడుతున్నరా ? అని ప్రశ్నించారు. వైఎస్సార్ మైనారిటీలను ప్రేమించే వారు... ఇప్పుడు జగన్ మైనారిటీలపై బీజేపీ దాడులు చేస్తుంటే స్పందించడం లేదని విమర్శించారు షర్మిల. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించలేనీ మీరు వైఎస్సార్ వారసులు ఎలా అవుతారని నిలదీశారు. బీజేపీనీ అడిగే శక్తి లేదు. నిలదీసే దమ్ము కూడా లేదని తూర్పారబట్టారు. పోలవరం అడిగే సత్తా లేదు...హోదా కోసం కొట్లాడే పరిస్థితి లేదన్నారు. దేశంలో బీజేపీ వేరే అర్థం ఉంటే ఇక్కడ మాత్రం బాబు, జగన్, పవన్ అని విమర్శలు చేశారు. ఈ ఎన్నికల్లో మన జాతకాలు మారాలని పిలుపునిచ్చారు. కడప నా పుట్టిన ఇల్లని చెప్పుకొచ్చిన షర్మిల. జగన్ ఎలా పుట్టారో తను కూడా అలానే పుట్టానన్నారు. జమ్మల మడుగు ఆసుపత్రిలో పుట్టినట్టు చెప్పుకొచ్చారు. జగన్‌కు నేను వ్యతిరేకి కాదన్నారు షర్మిల. ఇద్దరిదీ ఒకటే రక్తం అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మారిపోయారని ఆరోపించారు. ఇప్పుడున్న జగన్‌ను ఎప్పుడు చూడలేదన్నారు. అయనకు క్యాడర్‌కి, పార్టీకి తాను చేసిన సేవలు గుర్తు లేవన్నారు. తనపైనే స్టోరీలు అల్లుతున్నారని అవేదన చెందారు. రోజుకో జోకర్‌ను తీసుకొచ్చి బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు. కొత్తగా వచ్చిన జోకర్ ప్రణబ్ ముఖర్జీ పేరు ప్రస్తావించారని తన భర్త వెళ్లి అనిల్‌ను కలిసినట్టు విమర్శలు చేస్తున్నారని అన్నారు షర్మిల. జగన్‌ను బయటకు రానివ్వద్దు లాబియింగ్ చేశామని కొత్త పుకార్లు సృష్టిస్తున్నరన్నారు. సాక్ష్యం చెప్పడానికి ప్రణబ్ లేరనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వీళ్ల కుట్రలకు అంతే లేదన్నారు. తనకు పదవి అకాంక్ష ఉంటే నాన్నను అడిగి తీసుకోనా అని ప్రశ్నించారు. వైసీపీలోనైనా పదవి తీసుకోనా అని చెప్పుకొచ్చారు. అప్పుడు అనిల్, భారతి రెడ్డితో కలిసి సోనియా వద్దకు వెళ్ళారు... మరి అమెకు తెలియకుండా ఎలా అడిగారని ప్రశ్నించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.